జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శనివారం 12 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :240 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967



## స్టార్టప్‌ల కోసం భారత్‌లో ప్రపంచస్థాయి ఎకోసిస్టమ్

- బ్రిక్స్ దేశాలు దీన్ని వాడుకోవచ్చు: మోదీ
- ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యపర ఆంక్షలు పెరుగుతుంటే, భారత్ ఆర్థిక బంధాల్ని బలోపేతం చేస్తుందన్న మోదీ
- వ్యాపార భాగస్వామ్యాలే వెన్నెముక అని ప్రస్తావించిన పుతిన్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉందన్న ఇరాన్ అధ్యక్షుడు
- ప్రపంచ జీడీపీతో పోలిస్తే బ్రిక్స్ దేశాల ఆర్థిక వృద్ధి రెట్టింపు వేగంతో దూసుకెళ్తోంది

## డీఎస్సీపై జగన్ విషం కక్కడం

# బాధాకరం

- మాజీ సీఎం జగన్‌కు డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలుసా?
- డీఎస్సీపై వైఎస్సార్సీపీ ఆరోపణలపై ఎక్స్ వేదికగా స్పందించిన మంత్రి లోకేశ్
- కోర్టు చివాట్లు పెట్టినా జగన్‌లో మార్పు రాలేదు
- ఉపాధ్యాయులను బెదిరించే ధోరణిలో మాట్లాడటం సరికాదు




**అమరావతి**

మాజీ సీఎం జగన్‌కు డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలుసా? అని మంత్రి లోకేశ్ ప్రశ్నించారు. డీఎస్సీ పక్రియపై జగన్ విషం కక్కడం చాలా బాధాకరమని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ ఆరోపణలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన వీడియో విడుదల చేశారు. కోర్టు చివాట్లు పెట్టినా జగన్‌లో మార్పు రాలేదన్నారు. ఉపాధ్యాయులను బెదిరించే ధోరణిలో మాట్లాడటం సరికాదని, వారి జోలికొస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువగళం పాదయాత్రలో నిరుద్యోగ యువత కష్టాలు చూశానన్న లోకేశ్, ఏటా 3 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.

## దస్త్రాల పరిష్కారంలో

# జాప్యం వద్దు



- సీఎం చంద్రబాబు సమీక్షకు అధికారుల డుమ్మా
- వివరణ తీసుకోవాలంటూ సీఎస్‌కు సీఎం ఆదేశం
- మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు వెంటనే పరిష్కరించాలి
- స్వర్ణ గ్రామ, వార్డు సిబ్బంది జాబ్‌చార్ట్ సిద్ధం చేయండి
- 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు
- డ్రోన్లతో వైద్యం, వ్యర్థాలతో సంపద..

**అమరావతి**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజులుగా జరుగుతున్న కలెక్టర్ల సమావేశానికి పలువురు అధికారులు డుమ్మా కొట్టారు. దీంతో సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ అధికారుల నుంచి వివరణ తీసుకోవాలని సీఎస్ విజయానంద్‌ను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వంలో పాలన వేగంగా సాగాలంటే దస్త్రాల పరిష్కరించడంలో జాప్యం ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు దస్త్రాలను త్వరితగతిన క్లియర్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫైళ్లను సకాలంలో క్లియర్ చేయకుండా జాప్యం చేస్తున్న అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులు లేదా అంతకంటే తక్కువ సమయంలో ఫైళ్లను క్లియర్ చేసిన అధికారులను ప్రశంసించిన సీఎం.. గంటల్లోనే ఫైళ్లను క్లియర్ చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. నాలుగు రోజుల సమయం తీసుకుంటున్న మంత్రులు ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ల సదస్సుకు కొందరు అధికారులు హాజరుకాకపోవడంపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల గైర్హాజరుపై వివరణ తీసుకోవాలని సీఎస్ సాయి ప్రసాద్‌ను ఆదేశించారు.

- మిగతా3లో

BRICS 2026

## బ్రిక్స్ సదస్సు సర్వం సిద్ధం

- ఏఐ నుంచి వాణిజ్యం వరకు వీటిపైనే ఫుల్ ఫోకస్!
- శని, ఆదివారాల్లో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు సర్వం సిద్ధం
- ఈ మెగా సదస్సుకు హాజరుకానున్న ప్రపంచంలోని పలుదేశాల అగ్రనేతలు
- ముఖ్యంగా చైనా అధినేత జిన్‌పింగ్ ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత



## 'భారత్- రష్యా బంధానికి పునాది వేసింది నెహ్రూనే'

- కాంగ్రెస్ తీవ్ర వ్యాఖ్యలు- బీజేపీ కౌంటర్!
- రష్యాతో మైత్రి క్రెడిట్‌కు సంబంధించి కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం
- రష్యాతో బలమైన సంబంధాలకు నెహ్రూనే కారణమంటున్న కాంగ్రెస్
- దేశాన్ని కాంగ్రెస్ ముంచితే మోదీ నిర్మించారని బీజేపీ కౌంటర్!



## నేతన్నలకు

# ఊరట

- నూతన నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తులో కీలక నిబంధన మినహాయింపు
- 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు ఇస్తాం

**అమరావతి**

నూతన నేతన్న భరోసా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న చేనేతలకు ఊరటనిచ్చేలా కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్న భరోసా పథకం కింద పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే చేనేతలు బ్యాంకు స్టేట్ మెంట్ అందజేయాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. మాస్టర్ వీవర్ నుంచి వేతనాలు తీసుకున్న వివరాలు అందజేస్తే సరిపోతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని రకాల పెన్షన్లు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం

## యథాతథంగా


# ఎక్సైజ్ ట్యాక్స్

- అక్టోబర్ 1 నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీ
- 2026-27 ఎక్సైజ్ పాలసీ విడుదల
- దుకాణాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి
- 2026-27 మద్యం విధానంపై ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- మద్యం దుకాణాల మంజూరు, ఫీజుల విధివిధానాలపై మార్గదర్శకాలు విడుదల

**అమరావతి**

2026-27 ఎక్సైజ్ పాలసీపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం దుకాణాల మంజూరు, ఫీజుల విధివిధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ కొత్త ఎక్సైజ్ విధానం 2026 అక్టోబర్ 1 నుంచి 2027 సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. కొత్త పాలసీలో మద్యం దుకాణాల సంఖ్యను పెంచడం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలను ఓపెన్ కేటగిరీలో, మరో 340 దుకాణాలను కల్లుగీత కార్మికులకు రిజర్వ్‌డ్ కేటగిరీలో కేటాయించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం ఉన్న దుకాణాలకు వర్తిస్తున్న రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను యథాతథంగా కొనసాగించనున్నారు. ఓపెన్ కేటగిరీ దుకాణానికి రూ.60.5 లక్షలు : 50 వేలలోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరీ దుకాణానికి రూ.60.5 లక్షలు, రిజర్వ్‌డ్ కేటగిరీకి రూ.30 లక్షల ఫీజును నిర్ణయించారు. 50 వేల నుంచి 5 లక్షల వరకు జనాభా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరీకి రూ.71 లక్షలు, రిజర్వ్‌డ్ కేటగిరీకి రూ.35 లక్షల ఫీజు వసూలు చేయనున్నారు. 5 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాలు, పట్టణాల్లో ఓపెన్ కేటగిరీ దుకాణానికి రూ.93.5 లక్షలు, రిజర్వ్‌డ్ కేటగిరీకి రూ.46.8 లక్షల ఫీజు నిర్ణయించారు. పర్మిట్ రూమ్‌లకు రూ.5 లక్షలు : అదేవిధంగా పర్మిట్ రూమ్‌లకు

- మిగతా3లో



## ఢిల్లీ నుంచి అగ్రదేశాలకు

## పుతిన్ సవాల్

- 'బ్రిక్స్' బలమేంటో చెప్పిన రష్యా అధ్యక్షుడు!
- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా 40 శాతానికి పైగా ఉందన్న పుతిన్



## యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోంది

- విద్యా వ్యవస్థలో జరుగుతున్న పేపర్‌లీక్, అధిక ఫీజుల గురించి ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు
- వ్యవస్థను మార్చాలంటే ప్రతి విద్యార్థి స్వరాన్ని వినడం అత్యవసరమన్న

# తాగునీటి కోసం తెలుగుగంగ ఎస్ఆర్ 1,2 ల ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలి

**– ఏ.వి.రమణ**

**దువ్వూరు, సెప్టెంబర్ 11 ( ప్రజా జ్యోతి )** కడప జిల్లాలో దువ్వూరు,మైదుకూరు మండల ప్రజలకు తాగునీటి కోసం తెలుగుగంగ ఎస్ఆర్1,2 ల ప్రాజెక్టులకు వెలుగోడు నుంచి నీటిని విడుదల చేయాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతు సేవాసమితి కడపజిల్లా సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి కడప జిల్లా ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రైతు గ్రామ బాటా కార్యక్రమంలో భాగంలో 11వ రోజు దువ్వూరు మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట రైతు సేవాసమితి దువ్వూరు మండల సమితి నాయకులు ,రైతులుతో కలిసి శుక్రవారం నిరసన తెలియజేశారు.అనంతరం తహసీల్దార్ సునీత కు వినతి పత్రం అందించారు.ఎలినినో ప్రభావంతో వర్షాలులేక, కడప జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులనుహైనా కేసీ.కెనాల్, తెలుగు గంగ ఆయకట్టు రైతులకు ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో ఎటువంటి పంటలకు కూడా నీరు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి నందున కడప జిల్లానుకరువు జిల్లాగా ప్రకటించి, ప్రతిరైతు కుటుంబానికి,ఈ సంవత్సరం జీవనోపాధి కోసం 30 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందజేయాలని, అలాగే భవిష్యత్తులో కూడా నీరు లేక రైతులు, ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్ట్ లైన రాజోలి, జోలద రాశి, తెలుగుగంగ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి తొందరగా పూర్తిచేయాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని దువ్వూరు మండల తాసిల్దార్ భూమి రెడ్డి సునీత గారికి అందజేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవాసమితి మైదుకూరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మాడిశెట్టి సహదేవుడు, అన్నవరం వెంకటేశ్వర్లు, రైతు సేవా సమితి దువ్వూరు మండల్ నాయకులు కటూరు రాఘవేంద్ర, జిల్లెల్ల శ్యామ్ కుమార్, సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బీసీ. మాచయ్య తదితరులతో పాటు రైతులు కూడా పాల్గొన్నారు.



# పోషణ మాసోత్సవాలు ప్రారంభం

**దువ్వూరు, సెప్టెంబర్ 11 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలో దువ్వూరు -4 గుడిపాడు-3 అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం సూపర్వైజర్లు వరలక్ష్మి,సౌజన్య ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 9 వ తేదీ నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు పోషణమాసోత్సవాలు కార్యక్రమాన్ని,ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నెల రోజులపాటు జరుపుకుంటాము.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము "మన అంగన్వాడి మన బాధ్యత" అని అంగన్‌వాడీ కేంద్రాలను కేవలం పోషకాహార పంపిణీ కేంద్రాలుగా కాకుండా, సమాజ భాగస్వామ్యంతో కూడిన సంరక్షణ, ఆరోగ్య కేంద్రాలుగా మార్చడమే దీని లక్ష్యం అని చిరుధాన్యాలు (మిల్లెట్స్), పప్పుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, మరియు ప్రోటీన్లు ఎక్కువగా ఉండే స్థానిక ఆహార పదార్థాలు, అలాగే గర్భవతులకు,బాలింతలకు, మరియు ఆరు నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ ప్రకారము పౌష్టికాహారాన్ని అందించడము మరియు అంగన్వాడీ కేంద్రాలలో 3 నుండి 6 సంవత్సరాల చిన్నారులకు, మెనూప్రకారం నాణ్యమైన, వేడివేడి పౌష్టికాహారాన్ని అందించడం. మరియు సమాజ భాగస్వామ్యం అంగన్‌వాడీ మేనేజ్‌మెంట్ కమిటీలను బలోపేతం చేసి, పర్యవేక్షణలో స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేయడం. 6సంవత్సరాలలోపు పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు అవసరమైన పోషణ, ఆటల ద్వారా కూడిన విద్యను (ఈసిసిఈ ) అందించడం,ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (పిఎంవివివై ) -గర్భిణులు, బాలింతల సంరక్షణకు ఆర్థిక సహాయం అందించే పిఎంవివివై కి అర్హులైన మహిళలందరినీ నమోదు చేశారు.ఐవిఆర్ కాల్స్ గురించి ప్రజలకు సూపర్ వైజర్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కార్యకర్త రమాదేవి,ఆయా బాలనాగమ్మ ఆశ వర్కర్ పాల్గొన్నారు.





## జాతీయ అటవీ అమర వీరుల దినోత్సవం: అటవీ అమర వీరులకు ఘన నివాళి

**పోరుమామిళ్ళ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్లలో జాతీయ అటవీ అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పోరుమామిళ్ళ రేంజ్ కార్యాలయంలో రేంజ్ అధికారి శ్రీ రఘునాథ రెడ్డి గారి ఆధ్వర్యంలో అటవీ అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరులైన అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం రేంజ్ అధికారి మాట్లాడుతూ... అటవీ, పర్యావరణ పరిరక్షణలో సిబ్బంది అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రయాణాల సమయంలో, ముఖ్యంగా మోటార్ సైకిల్‌పై వెళ్తున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిపై వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకుని, పూర్తి నిజాయితీ, నిబద్ధతలతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది శ్రీనివాసరావు, రాజేష్, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, డాగ్ స్క్వాడ్ హాసన్, గురయ్య మరియు ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొని అమర వీరులకు నివాళులర్పించారు.



## మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలలో మొదటి స్థానం సాధించిన శ్రీ శంకరాచార్య హై స్కూల్ విద్యార్థులు

**పాఠశాల కరెస్పాండెంట్ ములే రామమోహన్ రెడ్డి**



**దువ్వూరు,సెప్టెంబర్ 11 ( ప్రజా జ్యోతి )** జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీల్లో మైదుకూరు ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పోటి పరీక్షల్లో దువ్వూరు మండల ఫస్ట్ సాధించిన గుడిపాడు గ్రామం శ్రీ శంకరాచార్య హైస్కూల్ విద్యార్థులు.ఈ పోటీల్లో నారుపల్లె చేతన్ కుమార్ రెడ్డి (చిన్న సింగనపల్లె ) మరియు మంచాల సోమనాథ్ రెడ్డి (చిన్న సింగనపల్లె ), తూల బండి కాత్యాయని (సంజీవరెడ్డిపల్లె ) అనే విద్యార్థులు పాఠశాల తరపున పాల్గొని దువ్వూరు మండల ప్రథమ స్థాయిలో నిలిచారు.వీరికి జన విజ్ఞాన వేదిక కడప జిల్లా కోఆర్డినేటర్ జె సుబ్బయ్య చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. అలాగే వీరిని పాఠశాల కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందము, స్థానికులు అభినందించడం జరిగింది.

## పెన్షన్ల దరఖాస్తుల గడువు పెంచాలి... సిపిఐ. బనగానపల్లె సమితి

**అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేయాలి...**

**సిపిఐ మండల. కార్యదర్శి శివయ్య.డిమాండ్**



**బనగానపల్లె:సెప్టెంబర్=11ప్రజాజ్యోతి** బనగానపల్లె లొ సామాజిక భద్రతా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే గడువును రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల ఆఖరి వరకు పొడిగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)గా డిమాండ్ చేస్తున్నాము అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కళాకారులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు డప్పు కళాకారులూ చర్మకారుల మరియు ఇతర పేద, బలహీన వర్గాల ప్రజలు దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరింది. పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియకు ప్రభుత్వం విధించిన గడువు తక్కువగా ఉండటంతో అనేక మంది అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారని సిపిఐ పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకపోవడం, సాంకేతిక సమస్యలు, ధ్రువపత్రాల సేకరణలో జాప్యం, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితుల కారణంగా పలువురు అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని తెలిపింది.అందువల్ల దరఖాస్తుల స్వీకరణ గడువునుఈ నెల ఆఖరి వరకు పొడిగించాలని, ప్రతి గ్రామం మరియు వార్డు సచివాలయంలొ అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సిపిఐగా విజ్ఞప్తి చేస్తున్నాము అలాగే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి అర్హతను పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని సిపిఐ స్పష్టం చేసింది. తిరస్కరించిన దరఖాస్తులకు కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేసి, అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు పెన్షన్ అనేది దానం కాదని, పేదలు మరియు బలహీన వర్గాలకు ప్రభుత్వం కల్పించాల్సిన సామాజిక భద్రత అని సిపిఐ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దరఖాస్తుల గడువు పొడిగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది ఈ కార్యక్రమం లొ సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు అవుకు మండల కార్యదర్శి నాగంజనేయులు సుబ్బయ్య రాజాక్ బాషా సునీల్ ఆచారి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు

## బోర్ రిపేర్ చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

**డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ విమర్శ**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి)** గోపవరం మండల పరిధిలోని చిన్న గోపవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు తాగటానికి నీళ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, పాఠశాలలో చెడిపోయిన బోరును వెంటనే రిపేరు చేయించాలని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కె.మస్తాన్ షరీఫ్, ఎస్.కె.ఆదిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం బద్వేలు ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీవోను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపవరం మండలంలోని చిన్న గోపవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బోరు చెడిపోయి 20 రోజులు కావస్తున్నదని, దీంతో విద్యార్థులు తాగటానికి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఈ విషయంపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి రాతపూర్వకంగా తెలియజేస్తూ, బోర్ ను తక్షణమే రిపేరు చేయించాలని కోరినప్పటికీ అధికారులు స్పందించలేదన్నారు. బోరును మరమ్మత్తు చేయించడం పెద్ద ఖర్చుతో కూడుకున్నది కాకపోయినప్పటికీ అధికారులు అలసత్వం వహించడం తగదన్నారు. అధికారుల వైఖరి వల్ల ప్రాథమిక స్థాయి విద్యార్థులు తాగటానికి నీళు లేక భోజన సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించి బోర్ రిపేర్ చేపించి విద్యార్థులకు తాగునీటి వసతిని కల్పించాలని వారు కోరారు. దీంతోపాటు పి.పి కుంటలోని పాఠశాలలో కూడా తాగు నీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. అధికారులు తక్షణం స్పందించి నీటి సమస్యను పరిష్కరించకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఖాదర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరులో ఘనంగా ఇంటింటికి టీడీపీ కార్యక్రమం

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మైదుకూరు మున్సిపాలిటీ 5వ వార్డులో ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మైదుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నాయకత్వంలో టీడీపీ శ్రేణులు నిరంతరం పనిచేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాయిని పెద్దన్న, వీరభద్రుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ, 101వ బూత్ ఇన్‌చార్జ్ కమాల్ బాషా, టీడీపీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ ఆసీఫ్ హుస్సేన్, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, జనసేన నాయకులు కరీముల్లా, రాజశేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

**కర్లపాలెంలో ప్రజా దర్బార్‌లో అర్జీల స్వీకరణ**

**బాపట్ల సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారం చూపించడమే లక్ష్యంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజా దర్బార్ నిర్వహించారు. కర్లపాలెం గ్రామంలోని శ్రీ పెద్దింటమ్మ తల్లి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్టతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఒక్కొక్కరి నుంచి వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ప్రజలు అందించిన వినతులను పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకునే విధానానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి అంశాన్ని సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయంలో చండీ హోమం.



**ఆలమూరు సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):**శ్రీ నూకాంబికా అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే.శ్రీ మాత్రేనమః చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయంలో శుక్రవారం శ్రావణ మాస అమావాస్య సందర్భంగా చండీ హోమం పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ వీరి అప్పారావు, కార్య నిర్వహణాధికారి వుండవల్లి వీర్రాజు చౌదరి అధ్వర్యంలో జరిగిన చండీ హోమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ హోమాన్ని గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు వైభవంగా జరిపించగా, భక్తులు హోమంలో పలు రకాల ద్రవ్యాలను వేసి పూజించారు. అనంతరం భక్తజనం అమ్మవారిని దర్శించుకున్నారు.అలాగే ప్రతీ శుక్రవారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జరిగే అన్నదానంలో సుమారు 300 మంది అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ దరఖాస్తు గడువును పెంచాలి!..

**కరెంట్ బిల్లు ఆప్షన్ నుఏజెన్సీ ప్రాంతంలో మినహాయింపు ఇవ్వాలి!..**
**సి.పి.ఎం,పార్టీ!..**



**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**నూతనంగా పెన్షన్ దరఖాస్తు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినగడువు తేదీని పెంచాలని, సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు, విజ్ఞప్తి చేశారు. శుక్రవారం, రేఖపల్లి కామ్రేడ్ బొప్పన భీమయ్య, భవన్ లో సోయం చినబాబు, అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ దరఖాస్తు చేసుకోవడం కొరకు దరఖాస్తుదారులు రోజు వారి తిరగడం సరిపోతుందని, ఒకపక్క నెట్వర్క్ లేక దరఖాస్తులు తీసుకోక పోవడం, ఒక సమస్య అయితే మరోపక్క వరుస సెలవులు కావడం, దరఖాస్తు దారులకు పూర్తిన్యాయం జరిగే అవకాశం లేదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ దరఖాస్తు గడువుతేదీని ఈనెలచివరి వరకు పెంచిప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరిగేవిధంగా చూడాలని ఆయన కోరారు.అదేవిధంగా పింఛన్ దరఖాస్తు చేసుకునే ఆప్షన్లో విద్యుత్ బిల్లుతప్పనిసరి చేయడం వలన కరెంటులేని గ్రామాలప్రజలు కరెంటు బిల్లులు లేక పింఛన్ కి దూరమయ్యే పరిస్థితిలో ఏర్పడ్డాయని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క ఆగ్రామాలకి కరెంటు ఇవ్వక, మరొకపక్క పింఛను అందక తీవ్రంగా ఏజెన్సీలోని లబ్ధి దారులు ముఖ్యంగా ఆదివాసీలు, వెనుకబడిన బడుగు, బలహీనవర్గాల ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని ఆయన వాపోయారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ దరఖాస్తుగడువు తేదీని ఈనెల ఆఖరివరకు పెంచి,ఏజెన్సీ ప్రాంతంవరకు పింఛన్ దరఖాస్తుకు కరెంట్ బిల్లు తప్పనిసరి అనే ఆప్షన్ మినహాయింపు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.ఈ సమావేశంలో పార్టీమండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల నాయకులు పంకు. సత్తిబాబు, కారం సుందరయ్య పూనెం ప్రదీప్ కుమార్, పోడియం శ్రీరామ్ మూర్తి, వడ్లాది రమేష్,పులి బొజ్జి, గుండెపూడి లక్ష్మణరావు, కారం సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కె పి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో పర్యావరణహిత మట్టి వినాయకుల పంపిణీ




**గుంతకల్లు సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాబోవు వినాయక చవితి సందర్భంగా జాతీయ సేవా సమితి మరియు ఎకో క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణా నికి హితము చేసే విధంగా మట్టి వినాయకులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన రంగురంగుల వినాయకుల ని ఉపయోగించి పర్యావర ణాన్ని కాలుష్యం చేయకూ దదని, మనమంతా ఈ పచ్చని కళాశాల ఆవరణం లో మంచి విద్యావేత్తలుగా తయారై పర్యావరణాన్ని పరిరక్షించే భాగంలో పాలుపంచుకోవాలని తెలియజేశారు. అంతే కాకుండా విద్యార్థి దశ నుండి సమాజం పట్ల, పర్యావరణం పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్ నారాయణ, డాక్టర్ కే రవిశంకర్ మట్టి వినాయ కులను అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ హనుమంత రెడ్డి, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ గోపీనాయక్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ నాగరాజు అధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ పై ఉపా చటం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి దస్తగిరి



**నంద్యాల:సెప్టెంబర్=11 ప్రజాజ్యోతి** శుక్రవారం నాడు నంద్యాల జిల్లా డిఆర్ఓ రాము నాయక్ నంద్యాల అడిషనల్ ఎస్పీ ఖాదర్బాషా కు మాల మహానాడు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించినట్లు మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి తెలియజేశారు ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాదు పై ఉపా చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల కోట్లాది ప్రజల మనోభాలు దెబ్బతిన్నాయని ఆయన ఆరోపించారు ఈ కార్యక్రమంలో నంద్యాల మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బండి దేవాంతకుడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నంద్యాల మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మి ప్రముఖ న్యాయవాది రాజేంద్రప్రసాద్ పాస్టర్ యేసు రాజు బండి దేవదాసు మునగారా రాజారావు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం

**కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం**



**అమరావతి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** ప్రజల నుంచి వచ్చే సమస్యలకు వేగంగా పరిష్కారం చూపడంతో పాటు ప్రభుత్వ సేవల్లో సాంకేతికతను సమర్థంగా వినియోగించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లను ఆదేశించారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ పనితీరుపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని, క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సీఎం పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిని పాలనలో వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.అమరావతిలో నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు రెండో రోజు సమావేశంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ, ఐఏఎస్ పాల్గొన్నారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సేవల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు చేపడుతున్న చర్యలపై సదస్సులో చర్చ జరిగింది.జిల్లాల ఆర్థిక ప్రగతి, ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూల అభిప్రాయం పెంపొందించే చర్యలపై మంత్రులు, ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని మంత్రి నారా లోకేష్ సూచించారు. గ్రామ, వార్డు స్థాయిలో సిబ్బంది బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించి, పనిభారాన్ని సమతుల్యం చేయాలని సదస్సులో నిర్ణయించారు.

## విద్యార్థుల భద్రతకు కొత్తూరు సెంటర్లో బారికేడ్లు.




**ఆలమూరు సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్లో విద్యార్థుల భద్రత కోసం శుక్రవారం బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థుల సౌకర్యార్థం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చొరవ తీసుకున్నారు. దశాబ్దాలుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకు పాఠశాలల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే టీడీపీ మండల అధ్యక్షుడు ఈదర సత్తిబాబు, వాడపల్లి దేవస్థానం పాలకమండలి సభ్యులు సలాది నాగేశ్వరరావు కూడా ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు.

## ఆలమూరు శ్రీ జనార్దన స్వామివారి ఆలయంలో ఆలమూరు సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్ కుమార్ కు ఘన సత్కారం.



**ఆలమూరు సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):**ఆలమూరు శ్రీ జనార్దన స్వామివారి ఆలయం వెనుక వైపున ఉన్న షెడ్డును సొంత ఖర్చులతో మరమ్మత్తు చేయించి షెడ్డు ఎత్తును పెంచిన ఆలమూరు సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్ కుమార్ ను శుక్రవారం ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్ర కుమార్, పాలకమండలి సభ్యులు ఘనంగా సత్కరించారు. దేవస్థానం అభివృద్ధికి ఇతోధికంగా మద్దతు తెలియజేస్తున్న సతీష్ ను వారు అభినందించారు.

## మహిళా రైతులకు పెరటి తోటల పెంపకం పై శిక్షణ కార్యక్రమం



**దువ్వూరు, సెప్టెంబర్11 ( ప్రజా జ్యోతి )** మండలం ఎస్.టి.పల్లి గ్రామంలో ఏరువాక కేంద్రం, కడప ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో శుక్రవారం మహిళా రైతులకు కిచెన్ గార్డెన్ నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఏరువాక కేంద్రం కడప సమన్వయకర్త డా.ఎన్. కృష్ణ ప్రియ మాట్లాడుతూ కుటుంబ అవసరాలకు సరిపడే విధంగా 5 సెంట్ల స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకునే విధానం గురించి మహిళా రైతులకు వివరించారు. కూరగాయల ఎంపిక, విత్తనాల నాటడం, మొక్కల మధ్య దూరం, సేంద్రియ ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, కలుపు మరియు చీడపీడల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటి అవసరాలకు తాజా, పోషక విలువలు కలిగిన కూరగాయలను తక్కువ ఖర్చుతో పండించుకోవడం ద్వారా కుటుంబ పోషకాహార భద్రతతో పాటు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో 25 మంది మహిళా రైతులు పాల్గొని కిచెన్ గార్డెన్ ఏర్పాటుపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ మేనేజర్ ఎం.ప్రకాష్ మరియు అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చెత్త నుండి సంపద సృష్టి పై అవగాహనా కార్యక్రమం



**దువ్వూరు, సెప్టెంబర్11 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు గ్రామ పంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలనకు వెల్లాల గురుకుల పాఠశాల విద్యారులకు,వివిధ పద్ధతులను చూసి వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని మరియు పొడి చెత్త వేరు చేయు విధానాన్ని శుక్రవారం విద్యార్థులకు డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ,పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో వెల్లాల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తులసమ్మ,ఏపీఓ లక్ష్మీనారాయణ, ఈసీ ఇందిర ప్రియాంక, సాంకేతిక సహాయకులు బాల మునయ్య , క్షేత్ర సహాయకులు రత్నమ్మ, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు వెంకటయ్య, పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది మరియు గ్రామపంచాయతీ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవాలు. గర్భణులు,బా లింతలు, చిన్నారులు ఆరోగ్య స్థితిపై పరిశీలన...



**కోవెలకుంట్ల (సంజామల):సెప్టెంబర్=11 ప్రజాజ్వోతి** సంజామల మండల పరిధిలోని నొస్సం గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు అంగన్వాడి వర్కర్లు పోషణ మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంజామల మండల సూపర్వైజర్ జి శాంత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. థద నంతరం సూపర్వైజర్ జి శాంత మాట్లాడుతూ భారతదేశంలో పోషణ (పోషకాహార లోపం ) రహిత సమాజాన్ని నిర్వహించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో 9వ తేదీ నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గర్భిణీలు బాలింతలు చిన్నారులు ఆరోగ్య స్థితిపై అవగాహన మరియు తల్లులకు సమతుల్య ఆహారం గురించి అలాగే ప్రోటీన్స్ ఏ ఆహారంలో ఎక్కువగా పోషకాలు ఉంటాయని పోషకాలు గల ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎమ్మెస్ కేలు, గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

## భగవద్గీత శ్లోకాల పోటీల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులను అబినందించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె :సెప్టెంబర్ =11 ప్రజాజ్వోతి** ప్రొద్దుటూరులో ఇస్కాన్ ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి భగవద్గీత శ్లోకాల పోటీల్లో బనగానపల్లె ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభతో పాటు మత సామరస్యాన్ని చాటారు. 9వ తరగతి విద్యార్థిని ఇష్రత్ ముస్లిం మతానికి చెందినప్పటికీ ప్రథమ స్థానం, 10వ తరగతి విద్యార్థిని శ్రుతి క్రైస్తవ మతానికి చెందినప్పటికీ ద్వితీయ స్థానం సాధించి అందరికీ ఆదర్శంగా నిలవడం విశేషం. విజేతలైన విద్యార్థి నులను అభినందించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి వారి తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహాన్ని, శ్లోకా లు నేర్పించిన ఉపాధ్యాయుల కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యార్థినులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించి సత్కరించారు. ఈ విజయం మత సామరస్యానికి, పరస్పర గౌరవానికి చక్కని నిదర్శనమని పేర్కొన్నారు.

# మన ఏజెన్సీలో!.. వినాయక మండపాలు భక్తికి స్ఫూర్తి!..







మార్పుకు నాంది!..
అధికారులకు సహకరిద్దాం!..
అందరం కలిసి అద్భుతాన్ని సృష్టిద్దాం!..
జై వినాయక!..
జై. జై.వినాయక!..

**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** మట్టి వినాయకుడి నుంచి మానవతా సందేశం వరకు,మండపాల్లో కనిపించే అద్భుత ఘట్టాలు వినాయక చవితి అంటే కేవలం ఒక పండుగ. అదిభక్తికి ప్రతీక, కళకు వేదిక,ఐక్యతకు చిరునామా, యువత ఉత్సాహానికి ప్రతిరూపం, సమాజ చైతన్యానికి ఒక గొప్ప అవకాశం. వినాయక చవితి వచ్చిందంటే చాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాల్లోని వీధులు కొత్త కళను సంతరించుకుంటాయి. ప్రతి వీధిలోనూ రంగురంగుల మండపాలు, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథుని విగ్రహాలు కనువిందు చేస్తాయి. ఎక్కడ చూసినా భక్తిగీతాలు, మంగళ వాయిద్యాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణం నెలకొంటుంది. నేటి వినాయక మండపం కేవలం పూజాస్థలంగా మాత్రమే మిగలకుండా, ఒక సామాజిక సందేశ వేదికగా రూపాంతరం చెందడం విశేషం.

**మండపం అంటే ఒక చిన్న సమాజం!..**

ఒక వినాయక మండపాన్ని నిర్మించడంవెనుక ఎంతోమంది కష్టంతోపాటు,కృషిఉంటుంది. యువకులు, పెద్దలు, మహిళలు, చిన్నారులుకలిసి మండప నిర్మాణం, అలంకరణ, విద్యుత్ దీపాల ఏర్పాటు, ప్రసాదాల పంపిణీ, భక్తుల సౌకర్యాల నిర్వహణ వంటి బాధ్యతలను చేపడతారు. ఇక్కడ కులంలేదు, మతంలేదు, ధనిక, పేద, అనే తేడా లేదు, అందరూ గణనాథుని భక్తులే విఘ్నేశ్వరుడి ప్రసన్నం కోసం, అందరూ ఒకే కుటుంబ సభ్యులే, అందుకే వినాయక మండపం సమాజంలోని భిన్నవర్గాలను ఒక్కచోటికి చేర్చే ఒకఅందమైన వేదికగా నిలుస్తుంది.

**వినాయక విగ్రహాల వెనుక సృజనాత్మకత!..**

ప్రతి సంవత్సరం వినాయక విగ్రహాలు కొత్త, కొత్త, రూపాల్లో దర్శనమిస్తాయి. బాల గణపతి, విద్యాగణపతి, వీరగణపతి, నృత్యగణపతి, పర్యావరణ గణపతి వంటి అనేక రూపాలతో భక్తులను ఆకట్టుకుంటాయి. మరికొన్ని మండపాల్లో పురాణగాథలు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలు, శాస్త్ర సాంకేతిక విజయాలు, భారతీయ సంస్కృతి, గ్రామీణ జీవనం, వంటి అంశాలను ప్రతి బింబించే సెట్టింగులు ఏర్పాటు చేస్తారు. చిన్నారులు, యువకులు కలిసి రూపొందించే ఈ అలంకరణల్లో వారి సృజనాత్మకత, కళాత్మక ప్రతిభ, సాంకేతిక నైపుణ్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఒక మండపం ఒక చిన్నకళా ప్రదర్శనశాలగా మారుతుంది.ఒకవిగ్రహం, ఒకశిల్పకళా అద్భుతంగా నిలుస్తుంది.ఒక అలంకరణ ఒక సామాజిక సందేశంగా మారుతుంది.

**సామాజిక సమస్యలకు అద్దంపట్టే మండపాలు!..**

నేటి వినాయక మండపాల్లో అత్యంత ప్రశంసించదగిన అంశం సందేశాత్మక అలంకరణలు, బాల్య వివాహాలు వద్దు, వరకట్నం నిర్మూలించాలి, మహిళలను గౌరవించాలి, బాలికలను చదివించాలి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి, పర్యావరణాన్ని కాపాడాలి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి, రక్తదానంచేయాలి, అవయవదానం చేయాలి, రోడ్డుభద్రత పాటించాలి, విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి, ఇలాంటి ఎన్నో సామాజిక అంశాలను, మండపాల ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతోంది. వినాయకుడి ముందు వెలిగే దీపంకేవలం నూనెదీపం కాదు, అది మనిషిలోని చైతన్యాన్ని వెలిగించే జ్ఞానదీపం కావాలి.

**యువతకు దిశానిర్దేశం!..**

వినాయక ఉత్సవాల్లో యువతపాత్ర, ఎంతో కీలకం. మండప నిర్మాణం నుంచి నిమజ్జనం వరకు అనేక బాధ్యతలను యువకులే నిర్వహిస్తారు.ఈ సందర్భంగా వారికి నాయకత్వ లక్షణాలు, బృందస్ఫూర్తి, సమయపాలన, బాధ్యతాయుత ప్రవర్తన, సేవాభావంవంటి అనేక నుంచి లక్షణాలు వెలుబడే అవకాశాలు ఉన్నాయి. అందుకే వినాయక ఉత్సవాలను కేవలం వినోదానికి పరిమితం చేయకుండా, యువతలో సృజనాత్మకతను సేవాభావాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలు గా తీర్చిదిద్దాలి.

**అన్నదానం ఆపన్నులకు అండదండ!..**

చాలామండపాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులకు ప్రసాదాలు,పేదలకు భోజనం,వృద్ధులకు సహాయం, అనాథలకు అవసరమైన వస్తువుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేపడతారు. కొన్ని ప్రాంతాల్లో ఉత్సవ కమిటీలు రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు ఉచిత కంటి పరీక్షలు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తాయి. ఇలాంటి కార్యక్రమాలు గణనాథుని పూజను మానవ సేవతో ముడిపెడతాయి.

**ఎందుకంటే!..**

మానవ సేవే మాధవ సేవ"అనే భావనకు మించిన భక్తి మరొకటి లేదు. సాంస్కృతిక కార్యక్రమాలకు వేదిక. వినాయక మండపాలు మన కళా సంస్కృతికి కూడా నిలయాలుగా మారుతున్నాయి. హరికథలు, బుర్రకథలు, భజనలు, కోలాటాలు, నృత్య, ప్రదర్శనలు,సంగీత కార్యక్రమాలు, కవి సమ్మేళనాలు, నాటకాలు, పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాల నల్ల మరుగున పడుతున్న జానపద కళలకు ప్రోత్సాహం లభిస్తుంది. చిన్నారుల్లో కళలపట్ల ఆసక్తి పెరుగుతుంది. స్థానిక కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం లభిస్తుంది.

**పర్యావరణ హితమే నిజమైన భక్తి!..**

కాలానుగుణంగా వినాయక ఉత్సవాల్లో పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం పెరుగుతోంది. మట్టి వినాయక విగ్రహాల వినియోగం, సహజ రంగులవాడకం, ప్లాస్టిక్కు దూరంగా ఉండటం, శబ్దకాలుష్యాన్ని నియంత్రించడం, నిమజ్జన ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించడం వంటి చర్యలు ఎంతో అవసరం. వినాయకుడిని మట్టితో తయారు చేసి, అదే మట్టిలో కలపడం ప్రకృతితో మన అనుబంధానికి ప్రతీక,అందుకే పర్యావరణానికి హాని కలిగించని విధంగా ఉత్సవాలను, నిర్వహించడం ప్రతి భక్తుడి బాధ్యత, మండపంలో జరిగే పోటీలు – ప్రతి భకు ప్రోత్సాహం, చాలా చోట్ల వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం, క్విజ్, భక్తిగీతాలు, శ్లోకాలు, సాంస్కృతిక ప్రదర్శనలు వంటి పోటీలు నిర్వహిస్తారు. ఇవి పిల్లల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీస్తాయి. వినాయకుడు విద్యకు అధిదేవత. అందుకే ఆయన ఉత్సవాలు విద్యా, విజ్ఞాన, సృజనాత్మక కార్యక్రమాలకు వేదికకావడం అత్యంత సముచితం. భక్తితో పాటుబాధ్యత కూడాఉత్సవాలు ఎంత ఘనంగా జరిగినా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడటం ఎంతో ముఖ్యం. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని నియంత్రిస్తూ, మహిళలు, వృద్ధులు, చిన్నారులకు సౌకర్యం కల్పిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో తగిన ఏర్పాట్లు చేస్తూ ఉత్సవాలను నిర్వహించాలి. భక్తిఅంటే కేవలం దేవుడి ముందు చేతులు జోడించడం కాదు, ఇతరుల ఇబ్బందులను అర్థం చేసుకోవడం కూడా భక్తే. ప్రకృతిని కాపాడటం కూడా భక్తే, పేదవాడికి అన్నం పెట్టడం కూడా భక్తే.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం కూడా భక్తే.

**నిమజ్జనం – ఒక గొప్ప జీవన సందేశం!..**

వినాయక చవితి చివరి ఘట్టం నిమజ్జనం, కొన్ని రోజుల పాటు మన ఇంటిలోనూ, మన వీధిలోనూ, మన హృదయంలోనూ కొలువుదీరిన గణనాథుడిని కన్నీటి వీడ్కోలుతో సాగనంపుతాం. అయితే ఈ నిమజ్జనం మనకు ఒకగొప్పతాత్విక సందేశాన్ని ఇస్తుంది. వచ్చినది పోక తప్పదు, సృష్టికిలయం సహజం. శాశ్వతం ఏదీ కాదు, మట్టితో రూపొందిన విగ్రహంతిరిగి మట్టిలో కలిసిపోతుంది. అదే విధంగా మనిషి కూడా ప్రకృతిలోని ఒక భాగమేఅన్న సత్యాన్ని వినాయక నిమజ్జనం మనకు గుర్తుచేస్తుంది. అందుకే నిమజ్జనాన్ని క్రమ శిక్షణతో, పర్యావరణ హితంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి.వినాయక మండపం ఒక చిన్న ప్రదేశమే కావచ్చు,కానీ అక్కడి నుంచి వెలువడే సందేశం మాత్రం ఎంతో విశాలమైనది. అదిభక్తిని నేర్పాలి, భ్రాతృత్వాన్ని పెంచాలి, సేవాభావాన్ని నింపాలి, యువతకు దిశని చూపాలి, చిన్నారుల ప్రతిభను వెలికి తీయాలి, సమాజంలోని సమస్యలపై చైతన్యం కలిగించాలి, పర్యావరణ పరిరక్షణకు పిలుపు నివ్వాలి. మానవత్వాన్ని మేల్కొలపాలి. గణనాథుని మండపంలో వెలిగే ప్రతిదీపం ఒక ఇంటికే కాదు,ఒక సమాజానికి వెలుగు కావాలి. వినాయకుని నుదుటి తిలకంభక్తికి చిహ్నమైతే,ఆయన మండపం నుంచి వినిపించే సందేశం మానవత్వానికి మార్గదర్శకం కావాలి. "విఘ్నాలను తొలగించే వినాయకుడు మన హృదయాల్లోని అజ్ఞానం, అసూయ ద్వేషం,స్వార్థం అనే విఘ్నాలను కూడా తొలగించి, జ్ఞానం,సేవ, సౌభ్రాతృత్వం, సంస్కారం అనే సుగుణాలను ప్రసాదించాలి. అదే నిజమైన వినాయక చవితి. అదే నిజమైన ఉత్సవస్ఫూర్తి.అదే గణనాథుని ఆరాధనకు పరమార్థం, ప్రతీ ఒక్కరు గ్రహించాలి. సమాజంలో మార్పు రావాలి. అదే పదే,పదే అందరం కోరుకుందాం.

అధికారులకు సహకరిద్దాం..

ఐక్యతే మనమార్గంమనే సందేశం పదిమందికి పంచుదాం...

## అడవిబిడ్డకి నాడిపట్టే అవకాశం!..

**ఆదివాసీ ఆడబిడ్డకి వైద్యసీటు!..**
**మెడిసిన్ లో మెరిసిన మరో ముత్యం!..**
**గిరిపుత్రికను వరించిన వైద్య సీటు!..**
**విశాఖపట్నం ఎన్.ఆర్.ఐ,లో సీటు!..**



**వి.ఆర్. పురం,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఏజెన్సీ ప్రాంతంలోని మన్యం అడవి బిడ్డలు వైద్య సీటులో సైతం విజయ కేతనం ఎగుర వేస్తున్నారు. గిరిపుత్రులు కేవలం కొండకొనలకే పరిమితం కాదుని, ఏదైనా సాధించగలరని ఏజెన్సీ విద్యార్థులు నిరూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల విడుదలైన "నీట్" ఫలితాల్లో వర రామచంద్రాపురం, మండలా నికి చెందిన కాక వర్షిణి ప్రియ, ఉత్తమ ప్రతిభ కనబరిచి మంగళగిరి, ఎన్. ఆర్.ఐ, మెడికల్ కాలేజీలోఎం.బి.బి.ఎస్,ఉచిత సీటు కైవసం చేసుకుంది. అదే విధంగా మండల పరిధిలో నెల్లిపాక పి.హెచ్.సి,లో ఎం.పి.హెచ్. ఈ.వో,గా పనిచేస్తున్న పాయం నాగేశ్వరరావు, కూతురు హిమ బిందు విశాఖపట్నం ఎన్.ఆర్.ఐ,లోఎం.బి.బి.ఎస్, ఉచిత సీటు సొంతం చేసుకుంది. వరరామచంద్రాపురం, మండలం ఉమ్మడి వరానికి చెందిన నాగేశ్వరరావు, వెంకమ్మ దంపతుల, తృతీయ కుమార్తె హిమ బిందు.ఎన్నో కష్టాలను, ప్రతికూల పరిస్థితులను అధిగమించి వైద్య రంగంలో ఎం.బి.బి.ఎస్, సీటు సాధించి అపూర్వ విజయాన్ని సొంతం చేసుకుంది. మన్యంలో మారుమూల గ్రామంనుండి పట్టుదలతో చదివి "నీట్" పరీక్షలో ఉత్తీర్ణత సాధించి వైద్య సీటు దక్కించుకున్నారు. తన గిరిజన గ్రామాలకు సరైన వైద్యం అందక ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసితానే డాక్టర్ అవ్వాలని ఈనిర్ణయం తీసుకున్నాట్టు హిమబిందు తెలిపారు. ఆదివాసీ బిడ్డ మెడిసిన్, సీటు సాధించడంతో పలువురు అభినందనలు తెలిపారు.

## శ్రీ వీరభద్ర లక్ష్మి నరసింహా స్వామి ఆలయంలో శ్రావణమాస అమావాస్య పూజలు



**చెన్నూరు, సెప్టెంబర్ ,11,** చెన్నూరు మండలం శివాల పల్లి జింకల వంక ప్రక్కన వెలసిన శ్రీ వీరభద్ర లక్ష్మీనరసింహస్వామి(ఉరుకుంద ఈరన్న స్వామి) ఆలయంలో శుక్రవారం శ్రావణమాసం అమావాస్య పూజలు వైభవంగా జరిగాయి, ఉదయం శ్రీ వీరభద్ర లక్ష్మీనరసింహస్వామి వారికి అభిషేకం అలంకరణ కు పాలు పెరుగు పండ్లు వస్త్రాలు ప్రసాద వితరణ కు సంబంధించి శివాల పల్లి గ్రామ వాస్తవులు శ్రీ సిరంగి చిన్న ఓబయ్య గారి సతీమణి కీర్తిశేషులు సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్వామివారికి సమర్పించారు, ఆలయ ప్రధాన అర్చక పురోహితులు కిరణ్ కుమార్ శర్మ, ఆలయ వ్యవస్థాపకులు శ్రీ పొట్టి పాటి ప్రతాపరెడ్డి శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి అభిషేక పూజలు ఆలయంలో వెలసిన శ్రీ వినాయక స్వామి కి పూజలు అలంకరణ ప్రసాద వితరణ నిర్వాహకులు శ్రీ సిరంగి చిన్న ఓబయ్య వారి కుటుంబ సభ్యులు చేతులు మీదుగా పూజలు నిర్వహించారు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు, వర్షాలు కురవాలని ప్రజలు సుఖశాంతులతో కలిసి ఉండాలని స్వామివారిని వేడుకున్నారు, శ్రావణమాసం అమావాస్య రోజు కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు,పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు, శివాలపల్లి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా శ్రీ వీరభద్ర లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్నారు,

## తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో రాష్ట్ర అధికార ప్రతినిధి మురళిరాజు పర్యటన



**పశ్చిమగోదావరి జిల్లా సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు తాడేపల్లిగూడెం నియోజవర్గం ఇంచార్జ్ వడ్డీ రఘురామ్ నాయుడు అధ్యక్షతన లో జమిని ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమన్య కమిటీ సమావేశాల్లో తాడేపల్లిగూడెం నియోజవర్గ స్థాయిలో వై.యస్.ఆర్.సి. పి ఐడీ కార్డ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళికృష్ణంరాజు వంకా రవీంద్రనాథ్ ,పార్లమెంట్ ఇన్చార్జ్ గూడూరు ఉమాబాల గపట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,రాష్ట్ర కార్యదర్శి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్,స్టేట్ జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## వేరుశనగ డెమో క్షేత్రాలను సందర్శించిన కేవీకే శాస్త్రవేత్తలు



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి ):**బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) బనవాసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన సి ఎఫ్ ఎల్ డి లో భాగంగా పెద్ద బొడబండ, చిన్నాపురం, కొటేకల్లు, గుడేకల్లు, పెద్దనెల్లేటూరు గ్రామాల్లో సాగు చేస్తున్న వేరుశనగ పంటను కేవీకే కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే. రాఘవేంద్ర చౌదరి, విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ టి. శ్రీచందన సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతు టి సి జి ఎస్–1694 రకం వేరుశనగ పంటను పరిశీలించి, పంట ఊడలు దిగే దశలో ఎకరాకు 200 కిలోల జిప్సమ్ వేయాలని సూచించారు. పచ్చదోమ, తామరపురుగు నివారణకు పసుపు, నీలం జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని, మొదలుకుళ్లు తెగులు నివారణకు ట్రైకోడెర్మా, సుడోమోనాస్ను వినియోగించాలని రైతులకు సూచించారు. పంట పరిస్థితిని పరిశీలించి సకాలంలో సమగ్ర యాజమాన్య సూచనలు అందించారు.ఈ కార్యక్రమం లో రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట

**రాఘవపురం, చుక్కలపాడులో దోమతెరల పంపిణీ**
**త్రిపురపెంటవీడులో గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు**
**అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలను సందర్శించిన వైద్యాధికారిణి**











**ఎటపాక, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారానే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దినకర్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని గౌరీదేవిపేట పీహెచ్సీ ఆధ్వర్యంలో నల్లకుంట గ్రామపంచాయతీ రాఘవపురంలో మరియు విస్సాపురం గ్రామపంచాయతీ చుక్కలపాడు గ్రామంలో శుక్రవారం దోమతెరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు దోమతెరలను అందజేసి, మలేరియా, డెంగ్యూ తదితర దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై విస్తృత అవగాహన కల్పించారు. రాఘవపురంలో దోమతెరలు అందజేసిన అనంతరం డాక్టర్ దినకర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరూ రాత్రి వేళల్లో తప్పనిసరిగా దోమ తెరలను ఉపయోగించాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మురుగు కాలువలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

**త్రిపురపెంటవీడులో వైద్య శిబిరం, గర్భిణులకు పరీక్షలు**

మరోవైపు త్రిపురపెంటవీడు సబ్ సెంటర్లో గౌరీదేవిపేట పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఎస్సీపీ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గర్భిణులకు రక్తపోటు, రక్తహీనత వంటి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను అందజేశారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిరంతరం వైద్యుల సలహాలు పాటించాలని ఆమె సూచించారు.

అనంతరం త్రిపురపెంటవీడు పంచాయతీ పరిధిలోని తోటపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని, సీతాపురం ఎంపీపీ ప్రాథమిక పాఠశాలను వైద్యాధికారిణి సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితులను, పాఠశాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో మలేరియా విభాగం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

కర్లపాలెంలో ప్రజా దర్బార్‌లో అర్జీల స్వీకరణ



**బాపట్ల సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారం చూపించడమే లక్ష్యంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజా దర్బార్ నిర్వహించారు. కర్లపాలెం గ్రామంలోని శ్రీ పెద్దింటమ్మ తల్లి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్టతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఒక్కొక్కరి నుంచి వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ప్రజలు అందించిన వినతులను పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకునే విధానానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి అంశాన్ని సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చన్నారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఎంపీడీవో సీపీఎం విమర్శ




**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి సెప్టెంబర్ 11** బ్రహ్మంగారిమఠం మండల ఎంపీడీవో ఎన్నికల విధానాల పట్ల ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ విమర్శించారు. గురువారం నాడు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారని సమావేశానికి టిడిపి, వైసిపి, బిజెపి పార్టీలను ఆహ్వానించిన ఎంపీడీవో వామపక్ష పార్టీలను పిలవకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర పార్టీలను ఆహ్వానించి జాతీయ పార్టీలైన వామపక్ష పార్టీలను పిలవకపోవడంలో ఆంతర్యమేంటని వారు ప్రశ్నించారు. ఎన్నికల సంబంధించినటువంటి సమావేశాలకు రెండు రోజులు ముందుగానే ఆయా పార్టీల అధ్యక్షులకు, కార్యదర్శులకు సర్క్యులర్ జారీ చేస్తారని అటువంటి పద్ధతిని ఎంపీడీవో పాటించకపోవడం తనకు ఇష్టమైన నచ్చిన వారిని మాత్రమే సమావేశాలకు పిలుచుకోవడం సరికాదని దీనిపైన కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయనున్నామని వారు తెలిపారు.

## బాలుడి మృతదేహానికి నివాళులర్పించిన పార్లమెంట్ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు ..



**చాగలమర్రి , సెప్టెంబర్ 11( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం కదిరిపురం తండాకు చెందిన భూకే రవి నాయక్ , రమణి బాయ్ కుమారుడు నితీష్ ఆరు సంవత్సరాలు, ఊపిరితిత్తుల వ్యాధితో గత పది రోజుల నుంచి బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం కర్నూలు కిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతూ చిన్నారి నితీష్ నాయక్ మృతిచెందాడు. ఈ విషయం తండావాసులను కలిచివేసింది.ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు చిన్నారి మృదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ బషీర్, కలాంబిడి బషీర్, టైలర్ భాష, కసినేని ఓబులేసు, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం వారుసుడు వై.ప్రదీప్ రెడ్డికీ ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బదినేహాల్ యాత్, అభిమానులు



**కౌతాళం, సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వై. ప్రదీప్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అభిమానుల మధ్య కేక్ కట్ చేయించారు. అన్న ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మారెన్నో జరుపుకోవాలని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆశిస్సులు కుటుంబ సభ్యులకు సదా ఉండాలని కోరారు.అలాగే రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బదినేహాల్ కార్యకర్తలు, అభిమానులు,అత్రి గౌడ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏలిని నో వల్ల రాష్ట్రానికి పెద్ద విపత్తు సంభవించింది దీన్ని జాతీయ విపత్తుగా పరిగణించాలి

ప్రభుత్వం ,స్వచ్ఛం సంస్థలు కలసి ప్రజలను రైతుల ను ఆదుకోవాలి ప్రభుత్వం అన్ని రకాల రైతుల బ్యాంకు అప్పులను మాఫీ చేయాలి

12న అనంతపురం జిల్లాలో పొలాలను పరిశీలించడానీ కి సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు డి జగదీష్ హాజరవుతారు

**గుంతకల్లు సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** రాష్ట్రానికి పెద్ద విపత్తు సంభవించింది దీనిని జాతీయ విపత్తుగా పరిగణించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక బి టి పక్కిరప్ప కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ హాజరై, ఆయన మాట్లాడుతూ ఎలిని నో ప్రభావం వల్ల రాష్ట్రానికి పెద్ద విపత్తు సంభవించిందని అది జాతీయ విపత్తుగా పరిగణించాలని అన్నారు. ఏలి నీ నో ప్రభావం వలన ఖరీఫ్ క్రాఫ్ ల కు క్రాప్ హాలిడే అయినవని విత్తనం వేసేకి పైరు కాలేదని ఎండిపోతున్నాయి నీ, వర్షాలు వచ్చే సూచనలు కూడా లేవునీ క్రాఫ్ హాలిడే గా అయినవని, హంద్రీనీవా కాలువ పక్కన ఉన్న కొద్దిపాటి భూములు తప్ప మిగిలినవి ఎండిపోతున్నా య ని అన్నారు. కావున ఇంత పెద్ద విపత్తు వచ్చినప్పుడు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలసి ప్రజలను, రైతులను, ఆదుకొన దానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూడా రైతులను ఆదుకునే టందుకు అన్ని రకాల బ్యాంకు అప్పులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వలసలు నివారించేందుకు ఉపాధి హామీ పనులు ఎక్కువ రోజులు పెంచాలని అన్నారు. కరోనా సమయంలో రేషన్ బియ్యం డబుల్ కోట ఇచ్చేవారని అలాగే ఇప్పుడు కూడా డబల్ కోట రేషన్ బియ్యం ఇవ్వాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ఆర్డిటి లాంటి సంస్థలు రైతులకు గతంలో ఎన్నో వాటర్ షెడ్లు చెక్ డాం లు నిర్మించి రైతులను ఆదుకున్నారని, ప్రస్తుత విపత్తులో ఆర్డిటి ద్వారా పశుగ్రాసం సప్లై చేయమని పశుసంపదను ఆదుకోవాలంటే ఆర్డిటి వారిని కూడా సిపిఐ గా మేము కోరుతామని ఆయన తెలిపారు. ఇతర స్వచ్ఛంద సంస్థలు మానవతా దృక్పథంతో ఈ విపత్తులను కాపాడడానికి ముందుకు రావాలని సిపిఐ పార్టీగా మేము కోరుతున్నా మని అన్నారు. పంజాబ్ నుండి వరి గడ్డినీ అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైల్వే వ్యాగిళ్ళ ద్వారా తెప్పించి సప్లై చేసేవారు, ఇప్పుడు కూడా గడ్డి కేంద్రాలు పెట్టి పశుగ్రాసం సప్లై చేయాలని ఆయన అన్నారు. వరదలు వస్తే ప్రజలను ఏ విధంగా ఆదుకుంటారో ప్రస్తుతం రైతులను , సన్నకారు రైతులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కరువు పర్యటన లో భాగంగా జాతీయ కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణ స్వామి, మల్లికార్జున రేపు అనంతపురం జిల్లాలో పొలాల్లో తిరిగి పరిశీలిం చడం జరుగుతుందని తెలిపారు. 13వ తేదీ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు వేమయ్య యాదవ్, కరువు యాత్ర జరుపుతామని అన్నారు. అలాగే కడప జిల్లాలో కూడా జిల్లా నాయకుడు చంద్రన్న కలుపుకొని పర్యటన చేస్తామని అన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికతన పశువులను, పశుసంపదను కాపాడాలని మేము కోరుతున్నాం, అన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపితో కలిసిన కూటమి అభ్యర్థుల ను ఓడించడానికి కలిసి వచ్చే సెక్యులర్ పార్టీలను కలుపుకొని




పోటీ చేస్తున్నామని సిపిఐ, సిపిఎం పోటీ లేకుండా కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. మిగతా పార్టీలు మాతో కలిసి వచ్చే వాటిని పరస్పర ఎన్నికల్లో ఒప్పందం చేసుకొని, ప్రతిపక్షాల ఓట్లు చీలకుండా అధికార పార్టీ కూటమి అభ్యర్థులను ఓడించేది లక్ష్యం అని తెలిపారు ముఖ్యంగా ప్రతిపక్ష అభ్యర్థికి ఓట్లు పడాలన్నదే మా లక్ష్యం అని అన్నారు. గుంతకల్ అనంతపురంలలో ఐదు స్థానాలు తగ్గకుండా పోటీ చేస్తామని, సత్యసాయి అనంతపురం జిల్లాలో ప్రతి పట్టణంలో మండలంలో సిపిఐ అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు ఈ ఎన్నికలను నిక్షిప్తపాతంగా నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ఎన్నికలు జరిగే విధంగా పట్టిష్టమైన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బి గోవిందు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు కొల్లాయప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విలువలు, భారతీయతకు ప్రతిబింబంగా బ్లోసమ్ సీబీఎస్ఈ పాఠశాల

### పాఠశాల పేరు, టైటిల్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి డా. రాజ్ భూషణ్ చౌదరి

**గుంతకల్లు సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య విద్యారణ్య భారతి స్వామీజీ వారి ఆశీస్సులతో, విలువలు, దేశభక్తి, ఆవిష్కరణలు, భారతీయ సంస్కృతి, సంప్రదాయా లను ప్రతిబింబించే బ్లోసమ్ సీబీఎస్ఈ పాఠశాల పేరు మరియు టైటిల్‌ను కేంద్ర జలశక్తి శాఖ మంత్రి, భారత ప్రభుత్వం డా. రాజ్ భూషణ్ చౌదరి న్యూఢిల్లీలోని తన అధికారిక కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యారణ్య మఠం తరఫున గౌరవ కేంద్ర మంత్రి డా. రాజ్ భూషణ్ చౌదరి ని ఘనంగా సత్కరిం చారు. శ్రీవారి బాలాజీ విగ్రహం, శాలువా మరియు వెంకటేశ్వర ప్రసాదాన్ని మంత్రికి అందజేసి, విద్యారణ్య మఠం తరఫున ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంతో పాటు పరిసర గ్రామీణ ప్రాంతాల విద్యార్థు లకు నాణ్యమైన, విలువ లతో కూడిన విద్యను అందిస్తూ, వికసిత్ భారత్-- 2047 లక్ష్య సాధనకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి భావన కలిగిన యువతను తీర్చిదిద్దే విద్యా సంస్థగా బ్లోసమ్ సీబీఎస్ఈ పాఠశాల అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విద్య అనేది కేవలం మార్కులు, ఉద్యోగాలకే పరిమితం కాకుండా విలువలు, వ్యక్తిత్వ వికాసం, దేశభక్తి, సామాజిక బాధ్యత,




సృజనాత్మకతతో కూడిన సమగ్ర విద్యగా ఉండాలని ఆయన సూచించారు. కార్పొరేట్ విద్యా విధానాలకు భిన్నంగా, భారతీయ విలువలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి) స్ఫూర్తికి అనుగుణంగా పాఠశాలను నిర్వహించా లని మంత్రి కోరారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు, నైపుణ్యాలతో పాటు భారతీయ విలువలను సమన్వయం చేస్తూ వారిని భవిష్యత్ భారత నిర్మాణం లో భాగస్వాములు గా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో బ్లోసమ్ సీబీఎస్ స్కూల్ మరియు విద్యారణ్య గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ మంజుల వెంకటేష్, డైరెక్టర్ అనప బాలాజీ, మై భారత్ ప్రతినిధి బిసాటి భరత్ పాల్గొన్నారు. విద్య, విలువలు, భారతీయత, ఆవిష్కరణలను సమన్వ యం చేస్తూ బ్లోసమ్ సీబీఎస్ఈ పాఠశాలను ఆదర్శ విద్యా సంస్థగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# డోన్,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**డోన్ ( ప్రజా జ్యోతి)సెప్టెంబర్ 11,** జీవీఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డోన్‌లో శుక్రవారం 1979 నుంచి 2025 వరకు చదివిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడినవిద్యార్థులతో ఘనంగాసమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో కళాశాల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డికి, పూర్వ విద్యార్థులకు ఘన స్వాగతం పలికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం,పూర్వ విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కళా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అందరినీ అలరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి విద్యార్థులతో, పూర్వ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించి తన అనుభవాలను, విశేషాలను పంచుకున్నారు. కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర కీలకం పలువురు వక్తలు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర






ఎంతో కీలకమని అన్నారు. ఈ కళాశాలలో విద్యనభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులు, తాము చదువుకున్న కళాశాల అభివృద్ధికి అనేక సందర్భాల్లో విరాళాలు, ఇతర సహాయ సహకారాల రూపంలో తమ వంతు కృషి చేశారని తెలిపారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను, విజయగాథలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకోవడం ద్వారా వారికి మంచి మార్గదర్శకత్వం, స్ఫూర్తి లభిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధిలో భాగస్వాములై తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు ప్రస్తుత విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన సీనియర్లు, సూపర్ సీనియర్లు ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ,పూర్వ విద్యార్థులను కళాశాల తరఫున శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ కళా ప్రదర్శనలు ఆలరించాయి అని తెలిపారు,

## డోన్,వైఎస్ఆర్ పార్టీ విస్తృత సమావేశం,

**డోన్ (ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 11,**నంద్యాల జిల్లాడోన్ టౌన్ లో శుక్రవారం నియోజకవర్గం విస్తృస్థాయి సమావేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ నాయకులు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు, నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో డోన్ పట్టణ




మున్సిపాల్ మాజీ మహిళలు కౌన్సిలర్లు శాలువలతో



సత్కరించడం జరిగింది,

# గణపతి మహోత్సవాలకు కంబాల రూ.15 లక్షల భారీ విరాళం

**ఇప్పటికే రూ.7 లక్షలు అందజేత....**

**తాజాగా మరో రూ.2 లక్షలు**

**అందించిన కంబాల...**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) సెప్టెంబర్ 11:** గోకవరం గ్రామంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు, భారీ గణపతి విగ్రహానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు భారీ విరాళాన్ని ప్రకటించారు. గుబ్బాలమ్మ కాంప్లెక్స్ యూత్ ఆధ్వర్యంలో గుబ్బాలమ్మ ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించనున్న భారీ గణపతి విగ్రహం ఏర్పాటుకు, ఉత్సవాల నిర్వహణకు రూ.15 లక్షలు విరాళంగా అందించనున్నట్లు కంబాల శ్రీనివాసరావు ప్రకటించారు. గుబ్బాలమ్మ ఆలయ ప్రాంగణంలో గణపతి నవరాత్రుల మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా సుమారు 25 అడుగుల ఎత్తు, 25 అడుగుల వెడల్పుతో భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. భక్తులను ఆకట్టుకునేలా ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు, నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు చేపడుతున్నారు. భారీ గణపతి విగ్రహం ఏర్పాటుకు, గణపతి ఉత్సవాలకు కంబాల శ్రీనివాసరావు తనవంతు సహకారంగా రూ.15 లక్షలు అందజేస్తానని గతంలో ప్రకటించారు. విరాళంలో భాగంగా ఇప్పటికే పలు దఫాలుగా రూ.7 లక్షలు అందజేయగా, తాజాగా మరో రూ.2 లక్షలు అందజేశారు. దీంతో ఇప్పటి వరకు మొత్తం రూ.9 లక్షలు విరాళాన్ని అందించారు. గోకవరం--తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో రూ.2 లక్షలు విరాళాన్ని కంబాల శ్రీనివాసరావు కాంప్లెక్స్ యువతకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గణపతి నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గోకవరం ప్రాంతంలో ఆలయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలకు కంబాల శ్రీనివాసరావు నిరంతరం తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని, నిర్వాహకులు పేర్కొన్నారు. అదే విధంగా గణపతి నవరాత్రి మహోత్సవాలకు భారీ విరాళం ప్రకటించి, ఇప్పటికే రూ.9 లక్షలు అందించడం పట్ల గుబ్బాలమ్మ కాంప్లెక్స్ యూత్ సభ్యులు, భక్తులు, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గణపతి ఉత్సవ కమిటీ యువత తదితరులు పాల్గొన్నారు...

# మలేరియా, డెంగీ నివారణే లక్ష్యం కుళ్లపాడులో దోమతెరల పంపిణీ

**ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అధికారులు చర్యలు**

**-- దోమతెరలను తప్పనిసరిగా వినియోగించాలని వైద్యాధికారి డాక్టర్ చెతన్ కుమార్ సూచన**





**కూనవరం, సెప్టెంబర్ 11 : ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం మండలంలోని కూనవరం ఆసుపత్రి పరిధిలోని వెంకటాయపాలెం సచివాలయం పరిధి కుళ్లపాడు గ్రామంలో శుక్రవారం దోమతెరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రజలను మలేరియా, డెంగీ వంటి దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నుంచి రక్షించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. పోలవరం జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి, చింతూరు ప్రాజెక్టు అధికారి, జిల్లా మలేరియా అధికారి, డిప్యూటీ డీఎంహెచ్‌వో, కూనవరం మండల కమిటీ సభ్యులు, కూనవరం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ చెతన్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో క్రిమిసంహారక దోమతెరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ చెతన్ కుమార్ మాట్లాడుతూ, మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ వంటి వ్యాధులను నివారించడంలో దోమతెరల వినియోగం ఎంతో కీలకమని తెలిపారు. ప్రజలందరూ పంపిణీ చేసిన దోమతెరలను క్రమం తప్పకుండా ఉపయోగిస్తూ, దోమల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం దోమతెరల వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. దోమతెరలను తమ గ్రామానికి పంపిణీ చేయడంపై కుళ్లపాడు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకున్న జిల్లా అధికారులు, కూనవరం మండల అధికారులు, కూనవరం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ చెతన్ కుమార్, వైద్య సిబ్బందికి గ్రామస్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎ. ఆశీర్వాదం, స్థానిక కార్యదర్శి, మాజీ సర్పంచ్ సొందే ముత్తమ్మ, ఆరోగ్య పర్యవేక్షకుడు డి. శ్రీనివాస్, స్థానిక యువజన నాయకుడు గిగా రామారావు, గ్రామ పెద్దలు మడకం బాలరాజు, మడకం రామకృష్ణ, ఆరోగ్య సహాయకుడు టి. రామకృష్ణ, ఆరోగ్య కార్యకర్త పి. నాగమణి, ఆశా కార్యకర్తలు జి. జయలక్ష్మి, ఎస్. చిన్నమ్మి, ఎస్. లక్ష్మి, హైమావతి, యేసుమని, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# బాపట్ల కలెక్టర్ వినోద్‌కుమార్ ఆలోచనకు సీఎం చంద్రబాబు ప్రశంసలు

**స్వర్ణ భవిత కేంద్రం ఏర్పాటుతో ప్రత్యేక అవసరాల చిన్నారులకు మెరుగైన సేవలు**




**బాపట్ల సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రత్యేక అవసరాలున్న చిన్నారుల భవిష్యత్తుకు బాపట్ల జిల్లా యంత్రాంగం చేపట్టిన స్వర్ణ భవిత స్కూల్ ఇంటిగ్రేటెడ్ స్పెషల్ నీడ్ చిల్డ్రన్ సెంటర్ రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ కేంద్రం ద్వారా ఆటిజం, ఇతర ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు విద్య, వైద్యం, వివిధ థెరపీలను ఒకే వేదికపై అందించే విధానాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్.వి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమాన్ని పరిశీలించిన సీఎం కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించారు.అమరావతిలో శుక్రవారం జరిగిన 8వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజు సమావేశంలో కలెక్టర్ స్వర్ణ భవిత కేంద్రం పనితీరును పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నిరుపయోగంగా ఉన్న పాఠశాల తరగతి గదులను పునరుద్ధరించి, వివిధ శాఖల నిధులను సమీకరించి కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన విధానాన్ని వివరించారు. విద్యాశాఖ నుంచి రూ.27 లక్షలు, సమగ్ర శిక్ష అభియాన్ నుంచి రూ.20 లక్షలు, పి4 కింద రూ.12 లక్షలతో కేంద్రాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం 28 మంది ఆటిజం పిల్లలు, భవిత కేంద్రానికి చెందిన ఎనిమిది మంది చిన్నారులకు ఈ కేంద్రంలో సేవలు అందుతున్నాయి. పిల్లల అవసరాలను గుర్తించడం నుంచి వైద్య పరీక్షలు, యూఐడీ, ఆధార్ నమోదు, సంక్షేమ పథకాల అనుసంధానం వరకు ప్రభుత్వ సేవలను ఒకే చోట అందించాలనే లక్ష్యంతో కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.వన్ చైల్డ్,వన్ ప్లాన్,వన్ రికార్డ్ విధానంతో ప్రతి చిన్నారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం కేంద్రం ప్రత్యేకతగా నిలుస్తోంది. స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, ఆక్యుపేషన్ థెరపీ వంటి సేవలతో పాటు బాపట్లలోని న్యాచురోపతి కళాశాలతో ఎంఓయూ ద్వారా ప్రత్యేక పంచకర్మ సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. బెంగళూరు నుంచి నిపుణులను రప్పించి వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు.ఇలాంటి సేవలు ఇప్పటివరకు ప్రధానంగా పెద్ద నగరాల్లోనే అందుబాటులో ఉండటంతో గ్రామీణ, చిన్న పట్టణ ప్రాంతాల తల్లిదండ్రులు పిల్లలను తీసుకెళ్లేందుకు అధిక వ్యయం చేయాల్సి వస్తోందని కలెక్టర్ వివరించారు. బాపట్లలోనే సమగ్ర సేవలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తల్లిదండ్రుల పై ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు చిన్నారులకు సమయానుకూలంగా అవసరమైన సేవలు అందించవచ్చన్నారు.కేంద్రం అమలు తీరుపై స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు.. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన అంశాలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఎంతమంది చిన్నారులకు అవసరం ఉంది ఎంత వ్యయం అవుతుంది ఏ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే అనుకూలంగా ఉంటుంది ఎలాంటి వాతావరణం, వసతులు అవసరం పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులకు ఎలాంటి థెరపీ, సహాయక సేవలు అందించాలి అనే అంశాలపై మూడు నెలల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. బాపట్లలో ఒక చిన్న ప్రయత్నంగా ప్రారంభమైన స్వర్ణ భవిత. ప్రత్యేక అవసరాలున్న చిన్నారుల జీవితాల్లో కొత్త ఆశలు నింపడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సమగ్ర కేంద్రాలకు ఒక నమూనాగా మారే అవకాశాన్ని కల్పించింది.

## హైస్కూల్ లో పర్యావరణహిత వినాయక చవితిపై విద్యార్థులకు అవగాహన.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 11.** పాలకొల్లు లోని పీఎం శ్రీ బిఆర్ ఎం.వి పి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ హిత వినాయక చవితి పై శుక్రవారం అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం శివలీల మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ ఇండ్ల వద్ద కుటుంబ సభ్యులతో చేసుకునే వినాయక చవితి పూజా కార్యక్రమానికి మట్టితోను డొక్కా పీచుతోను తయారుచేసిన గణపతి విగ్రహాలను ఉపయోగించాలని సూచించారు. స్కౌట్ టీచర్ ఎం వి ఎస్ ఆర్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు వార్డుల్లో ఇంటింటా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలన్నారు. సహజ మట్టి విగ్రహాలను సహజ రంగులను ఉపయోగించిన గణేష్ విగ్రహాలను ఉపయోగించడం వలన నీటి వనరులు కలుషితం కాకుండా ఉంటాయని తెలియజేయాలన్నారు. విద్యార్థులందరూ మట్టి విగ్రహాలని ఉపయోగించాలన్నారు. విద్యార్థులు అందరి చేత పర్యావరణహిత గణేష్ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం పాలకొల్లు మెయిన్ రోడ్, ప్రధాన వీధులలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్లే కార్డులు చేత పట్టుకుని పర్యావరణ పరిరక్షణ నినాధాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఫస్ట్ అసిస్టెంట్ ఈ శ్రీ లక్ష్మీ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం సురేష్, ఏ వెంకటేశ్వరరావు జి శ్రీనివాసరావు, పోతురాజు, నాగేశ్వరరావు పద్మావతి ఆండాలు, శ్రీదేవి పుష్పమణి తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో గడపగడపకు వైఎస్సార్‌సీపీ

**--25వ వార్డులో ప్రజల సమస్యలు తెలుసుకున్న పిల్లి సుభాష్ చంద్రబోస్,ముదునూరి మురళీకృష్ణంరాజు,పిల్లి సూర్యప్రకాష్**



**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** రామచంద్రపురం పట్టణంలోని 25వ వార్డు గాంధీపేట వీధిలో గురువారం నిర్వహించిన గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు,పీఏసీ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు,రాష్ట్ర అధికార ప్రతినిధి ముదునూరి మురళీకృష్ణంరాజు,వైఎస్సార్‌సీపీ రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుని స్థానిక సమస్యలు,మౌలిక వసతుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ 25వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని ముదునూరి మురళీకృష్ణంరాజు,పిల్లి సూర్యప్రకాష్ తెలిపారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తే 25వ వార్డు అభివృద్ధికి మరింత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, రాష్ట్ర,జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధికి భయపడవలసిన అవసరం లేదు ప్రాథమిక దశలోనే నివారించవచ్చు.

**తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్.**




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి)** కుష్టు వ్యాధికి భయపడవలసిన అవసరం లేదని, ప్రాథమిక దశలోనే నివారించవచ్చని తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలోని, బాలాయపల్లిలో కుష్టు వ్యాధిపై జరుగుతున్న సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. వైద్య సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనుమానితులను పరిశీలించి, వ్యాధి యొక్క లక్షణాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ, ఈ సర్వే శుక్రవారం నుంచి ఈ నెల 24వ తేదీ వరకు జరుగుతుందన్నారు. సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి, వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. అనంతరం గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఫీవర్ ,లార్వా ఇంటింటి సర్వే చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య మాట్లాడుతూ, దోమల వలన డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులు వస్తాయన్నారు. లార్వాదశలోనే దోమలను అంతం చేయాలన్నారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులను నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారి శంభు ప్రసాద్ సిహెచ్ఓ, చంద్రావతి, వైద్య సిబ్బంది వీరి జనార్దన్ రావు, రుక్మిణమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## కామవరం గ్రామ పెద్దలు కోరి శరణప్ప కుమారులు హఠాత్మరణం...నివాళులు అర్పించిన తెదేపా మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు



**కౌతాళం, సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం కామవరం గ్రామ పెద్దలు కోరి శరణప్ప గారి కుమారులు మంజునాథ్(37) నిన్నటి రోజున బెంగళూరు నందు హఠాత్మరణం చెందారు. గ్రామ నాయకులు విషయం మేరకు గ్రామానికి వెళ్ళి భౌతికకాయాన్ని సందర్శించి ప్రార్థివ దేహానికి నివాళులు అర్పిస్తూ,వారి మృతి పట్ల చింతిస్తూ,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని కాంక్షిస్తూ,ఈ కష్ట సమయంలో భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తూ,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమములో మండల నాయకులు కాత్రికి చంద్రన్న, తిక్కయ్య, నభిసాబ్, మఠ్రిస్వామి, జకీర్,అనుమేష్,భాషా మొదలగు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించడం జరిగినది

## వర్షానికి ప్రమాదకరంగా వాలిన విద్యుత్ స్తంభాలు

- ప్రమాదం జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించాలి
- తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికుల ఆందోళన



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పొందూరు మండల కేంద్రంలో ఎరుకల కాలనీ వద్ద ఉన్న పారా మిలటరీ మాజీ సోల్జర్ గొర్లే సూర్యారావు ఇంటి సమీపంలో ఉన్న రెండు విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా వాలిపోయాయి. వీటిలో ఒక విద్యుత్ స్తంభం ఇంటి వైపు వాలిపోగా, మరో ఇనుప విద్యుత్ స్తంభం కూడా ఒకవైపు ఒరిగి ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్తంభాలు మరింతగా వాలిపోయి విద్యుత్ తీగలు తెగిపడే ప్రమాదం ఉందని, దీనివల్ల ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. అసలే భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ప్రభుత్వం సూచనలు జారీ చేస్తున్న నేపధ్యంలో ఇటువంటి సమయంలో ఇక్కడ ప్రమాదం జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి స్తంభాలను సరిచేయాలని కోరుతున్నారు.సంబంధిత అధికారులు తక్షణమే అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను సురక్షితంగా నిలబెట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అమావాస్య పర్వదినాన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న టీడీపీ కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి



**కౌతాళం,సెప్టెంబర్ 11 ప్రజా జ్యో తి** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. క్షేత్ర ఆచారం ప్రకారం తొలుత శ్రీ మంచాలమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మఠానికి చేరుకుని మూల బృందావన దర్శనం చేసుకుని, స్వామివారికి అర్చన, అభిషేకం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, జరగాలని,రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని స్వామివారిని వేడుకున్నారు.అనంతరం ఆలయ మఠం అర్చకులు ఆయనకు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. టిడిపి సీనియర్ నాయకులు పన్నగ వెంకటేష్ స్వామి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి,మీడియా కోఆర్డినేటర్ విజయరామరెడ్డి, వగరూరు అబ్దుల్, సుగురు ఈరన్న, వట్టెప్ప నరసింహ, చిన్న సుంకప్ప,హండి హనుమంతు,సున్నం రామకృష్ణ,రామయ్య, భీమన్న,తిక్క స్వామి గౌడ్ టిడిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో ఏకగ్రీవాలు కాకూడదు.

- వైకాపా నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి



**హిందూపురం; ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 11: శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:** హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మధుమతిరెడ్డి మాట్లాడుతూపార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచనల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఏకగ్రీవాలు జరగకుండా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు సమావేశంలో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడం సంస్థాగత నిర్మాణం స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారి తరపున వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు అండగా నిలిచి పోరాటం చేయాలని మధుమతిరెడ్డి సూచించారు రానున్న రాజకీయ కార్యక్రమాలు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ మాజీ మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డి ఎంపీపీ రత్నమ్మ ఎంపిటిసి కృష్ణ వేణి రాముమూర్తి జబియుల్లా ఆసిఫ్ తిమ్మారెడ్డి మహేష్ గౌడ దాదు సుదీర్ శంకర్ రామకృష్ణారెడ్డి నిస్సార్ శ్రీరాములు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మట్టి వినాయకుడినే పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం





**బుట్టాయగూడెం సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):-** ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్,రసాయన రంగులతో తయారుచేసిన విగ్రహాల వల్ల నీరు,వాతావరణం కలుషితమవుతాయని అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని స్పార్క్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజర్లు, ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో, స్పార్క్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ బుట్టాయగూడెంలో శుక్రవారం పర్యావరణ అనుకూల వినాయక చవితి పై అవగాహనా సదస్సు,మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా

**స్పార్క్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ సింహాద్రి త్రినాథ్**

మట్టి వినాయకుల వినియోగంపై అవగాహన కలిగించారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్,రసాయన రంగులతో తయారుచేసిన విగ్రహాల వల్ల నీరు,వాతావరణం కలుషితమవుతాయని అందువల్ల ప్రతి ఒక్కరూ పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని సూచించారు.మట్టి వినాయకులనే పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.సదస్సు అనంతరం పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఏసుదాసు,బోటనీ లెక్చరర్ ఎం ఎల్ ఎన్ గణేష్,తెలుగు లెక్చరర్ శ్రీదేవి,పి వి రమణ పాల్గొన్నారు

# ప్రజల మధ్యే మహిళా అధికారుల పాలన

బాధ్యతల్లో నిబద్ధత సమస్యల పరిష్కారంలో

చొరవ బాపట్ల జిల్లాలో ప్రత్యేక ముద్ర




**బాపట్ల సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఒక వైపు అధికారిక బాధ్యతలు.. మరోవైపు ప్రజల సమస్యలు. సమయం ఎంతైనా. పని ఎంత ఉన్నా. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు స్పందించాలనే తపన. బాపట్ల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పలువురు మహిళా అధికారులు తమ పనితీరుతో ప్రభుత్వ పరిపాలనకు మానవీయ స్పర్శను జోడిస్తున్నారు. కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు వెళ్తూ. వారి కష్టాలను వింటూ.సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.పదవి అనేది కేవలం హోదా కాదని.. అది ప్రజలకు సేవ చేసే బాధ్యత అని నిరూపిస్తున్న మహిళా అధికారులు జిల్లాలోని వివిధ శాఖల్లో కనిపిస్తున్నారు. రెవెన్యూ, పోలీస్, మహిళా శిశు సంక్షేమం, విద్య, వైద్య ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల్లో పనిచేస్తున్న మహిళా అధికారులు తమ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గ్రామాలకు వెళ్లినప్పుడు అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించడం.. ప్రజలతో మాట్లాడటం.. మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఫైళ్ల నుంచి క్షేత్రస్థాయి వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిశీలనతోనే విధులు పూర్తికావు. ఒక పథకం అర్హుడికి చేరిందా,ఒక సమస్య పరిష్కారమైందా, గ్రామంలో వాస్తవ పరిస్థితి ఎలా ఉంది, అనే ప్రశ్నలకు సమాధానం క్షేత్రస్థాయిలోనే దొరుకుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన మహిళా అధికారులు తరచూ క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలకు చేరువవుతున్నారు. ప్రజలు తమ సమస్యను చెప్పుకునేందుకు అధికారి వద్దకు రావడం ఒక విధానమైతే.. అధికారి స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకోవడం మరో విధానం. రెండో విధానానికే బాపట్ల జిల్లాలోని పలువురు మహిళా అధికారులు ప్రాధాన్యం ఇస్తుండటం గమనార్హం. దీనివల్ల ప్రభుత్వ యంత్రాంగం తమకు అందుబాటులో ఉందనే భావన ప్రజల్లో ఏర్పడుతోంది. ఒత్తిళ్ల మధ్యా విధి నిర్వహణ మహిళా అధికారుల విధి నిర్వహణ అంత సులభమైనది కాదు. కార్యాలయ విధులతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలు, అత్యవసర పరిస్థితులు, ప్రజా ఫిర్యాదులు, శాఖాపరమైన లక్ష్యాలు. ఇలా అనేక బాధ్యతలను ఒకేసారి నిర్వహించాల్సి ఉంటుంది. అయినప్పటికీ వాటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న మహిళా అధికారుల సేవా స్ఫూర్తి అభినందనీయం. కొన్ని సందర్భాల్లో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినా. మరికొన్ని సందర్భాల్లో ప్రజల సమస్యను ఓపికగా విని మానవీయ కోణంలో స్పందించాల్సి వచ్చినా పరిస్థితికి అనుగుణంగా వ్యవహరించడం వారి బాధ్యతల్లో భాగంగా మారింది. ముఖ్యంగా మహిళలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునేలా అధికారులు కల్పిస్తున్న వాతావరణం వారికి మరింత చేరువ చేస్తోంది.అండగా ఉంటే మరింత మెరుగైన సేవలు ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తున్న మహిళా అధికారులకు ఉన్నతాధికారుల ప్రోత్సాహం ఎంతో అవసరం. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంతో పాటు అవసరమైన సిబ్బంది, వనరులు, భద్రత, నిర్ణయాలు తీసుకునే విషయంలో ఉన్నతాధికారుల సహకారం అందితే వారు మరింత సమర్థంగా పనిచేసే అవకాశం ఉంటుంది.అదే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే స్థానిక సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుంది. రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లే విషయంలో ప్రజాప్రతినిధులు అధికారులకు సహకరించడం మంచి పరిపాలనకు దోహదపడుతుంది. గుర్తింపు అవసరం ప్రోత్సాహం మరింత అవసరం ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్న మహిళా అధికారుల సేవలకు తగిన గుర్తింపు రావాల్సిన అవసరం ఉంది. ఒక అధికారి చేసిన మంచి పని మరో అధికారికి స్ఫూర్తిగా మారుతుంది. ఒక మహిళా అధికారి ప్రజల సమస్యను సానుభూతితో విని పరిష్కరించిన తీరు. మరో మహిళను కూడా ప్రభుత్వ కార్యాలయానికి వచ్చి తన సమస్యను చెప్పుకునే ధైర్యాన్ని ఇస్తుంది. ప్రజల గుండెల్లో నిలిచేది పదవి కాదు పదవిలో ఉన్నప్పుడు చేసిన సేవ బాపట్ల జిల్లాలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్న మహిళా అధికారులు ఇదే విషయాన్ని తమ సేవల ద్వారా చాటుతున్నారు. వారి కృషిని గుర్తించి అభినందించడంతో పాటు.. విధి నిర్వహణలో వారికి అండగా నిలిస్తే ప్రజలకు మరింత చేరువైన, స్పందించే పరిపాలన అందే అవకాశం ఉంది.ప్రజల సమస్యను వినే చెవి.. పరిష్కారం చూపే చొరవ. కష్టాల్లో అండగా నిలిచే మనసు ఉంటేనే అధికారి ప్రజల మనసుల్లో నిలుస్తారు. బాపట్ల జిల్లాలో ఆ దిశగా అడుగులు వేస్తున్న మహిళా అధికారుల సేవలు. ప్రజాసేవలో ఒక స్ఫూర్తిదాయక అధ్యాయంగా నిలుస్తున్నాయి.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వలవల యజ్ఞ ప్రసాద్ కు ఘన సన్మానం

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 11.** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొంది జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి చేతుల మీదుగా సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం కార్యక్రమం లో అవార్డు స్వీకరించిన వలవల యజ్ఞ ప్రసాద్ శుక్రవారం ఘన సన్మానం అందుకున్నారు. యలమంచిలి మండలం మట్లపాలెంలో శ్రీ పేరిచర్ల సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వలవల యజ్ఞ ప్రసాద్ ను శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని కె రాధికా రాణి అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో యజ్ఞప్రసాద్, పద్మజ్యోతి దంపతులను తల్లిదండ్రుల కమిటీ, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ చల్లా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ యజ్ఞప్రసాద్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పడంలోనూ విద్యా ప్రమాణాలు పెంపొందించడంలోనూ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఎంపిటిసి కడలి నరసింహులు మాట్లాడుతూ పాఠశాలలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఇంగ్లీషు సబ్జెక్టులో నూరు శాతం పాస్ రేటు సాధించడంలోనూ, పెనుమదం, గుంపర్రు, మట్లపాలెం పాఠశాలల కు అవసరమైన మౌలిక వనరులు, అభ్యసన సామాగ్రిని దాతల నుండి పూర్వ విద్యార్థుల నుండి సేకరించడంలోనూ యజ్ఞప్రసాద్ ఎంతో కృషి చేస్తున్నారని అయన కృషి ఫలితంగా



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవటం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులకే ఆదర్శవంతమైన ఉపాధ్యాయులయిన యజ్ఞ ప్రసాద్ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఆంగ్ల భాషలో అనేక సంవత్సరాలుగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న బోధనా విధానాన్ని పలువురు సన్మాన గ్రహీత యజ్ఞ ప్రసాద్ తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. తన 30 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో చేసిన పలు ఆదర్శ కార్యక్రమాలను వివరించారు. ఈ గౌరవం తన ఒక్కడిదే కాదని మట్లపాలెం హైస్కూల్ ఉపాధ్యాయులది అందరిదీ అని ఆయన పేర్కొన్నారు. తనను అభినందించిన ప్రజాప్రతినిధులకు మిత్రులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు ఆదినారాయణ కప్పల కృపావరం, గుణ్ణం రత్నకుమారి చించినాడ ఉన్నత



పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు వి మురళీధర్, సుధారాణి, కేవెల్ సరస్వతి,సబ్బే రామకృష్ణ, కేత అబ్బులు, గెద్దాడ సత్యనారాయణ, జి నీరజ, విజయకుమారి, కే. శ్రీనివాస్ కృపావరం కె శ్యామల కుమారి, జూనియర్ అసిస్టెంట్, ముదునూరి సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం

వీరాయిగూడెంలో ఘనంగా 'పోషణ మాసం' అవగాహన సదస్సు

చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధమ్మ

హాజరైన సర్పంచ్, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది

**ఎటపాక, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సరైన పోషకాహారం అందించినప్పుడే ఆరోగ్యవంతమైన తరానికి బలమైన పునాది పడుతుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ కె. రాధమ్మ స్పష్టం చేశారు. ఎటపాక మండలం, నెల్లిపాక పంచాయతీ పరిధిలోని వీరాయిగూడెం అంగన్‌వాడీ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'పోషణ మాసం' అవగాహన సదస్సు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు పౌష్టికాహార ప్రాధాన్యతపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉండే సమతుల్య ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవాలని సూచించారు. మన సాంప్రదాయ ఆహారాలైన రాగులు, జొన్నలు, సజ్జలు వంటి చిరుధాన్యాలను నిత్య జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఇంటి ఆవరణలోనే పెరటి తోటలను పెంచుకుని, రసాయనాలు లేని తాజా ఆకుకూరలు, కూరగాయలను ఆహారంగా వినియోగించుకోవాలని కోరారు.




చిన్నారుల శారీరక, మెదడు ఎదుగుదలకు పోషకాహారం అత్యంత కీలకమని, కేంద్రాల్లో అమలవుతున్న ప్రీ-స్కూల్ విద్యను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకమైన 'ప్రధానమంత్రి మాతృ వందన యోజన', పోషణ పర్యవేక్షణకు సంబంధించిన ఐవీఆర్ఎస్ సేవల వినియోగంపై మహిళలకు అవగాహన కల్పించారు. సమాజంలో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రజలందరూ ఉద్యమస్ఫూర్తితో భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె. భద్రమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పి. రవణ, కె. మల్లూరమ్మ, సీత, ప్రభావతి, పాఠశాల ఉపాధ్యాయుడు పి. కిరణ్ కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి ఎన్. భాస్కర్, ఏఎన్ఎం శిరీషతో పాటు పలువురు గ్రామ పెద్దలు, ఆశా కార్యకర్తలు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎచ్చెర్ల టీడీపీ ఇంచార్జి లంక శ్యామలరావును కలిసిన సూరన్న నాయుడు

**- శాలువాతో ఘన సత్కారం**
**- పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్ష**



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి లంక శ్యామలరావును విజయనగరం పార్లమెంటరీ బీసీ కమిటీ అధికార ప్రతినిధి,ధవళ పేట గ్రామ మాజీ సర్పంచ్ కంచరాన సూరన్న నాయుడు రణస్థలం మండల కేంద్రంలో.పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టడం నియోజకవర్గానికి శుభపరిణామని ,శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై మాట్లాడారు.ఈ సందర్భంగా సూరన్న నాయుడు మాట్లాడుతూ.. “లంక శ్యామలరావును మర్యాదపూర్వకంగా కలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు టీడీపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం సాధించేందుకు ,నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## మండల స్థాయిలో మరలా మెరిసిన ఏనుగుమర్రి



**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి సెప్టెంబర్ 11 :.** ప్యాపిలి మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలు ఈరోజు ఉదయం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్యాపలిలో నిర్వహించటం జరిగినది ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, మండల విద్యాధికారులు మహేశ్వర రెడ్డి,వెంకటేష్ నాయక్,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరళ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ప్రశ్నపత్రాలను ఆవిష్కరించి పరీక్షలు నిర్వహించారు.వక్తలు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పోటీతత్వం మరియు సృజనాత్మక ను పెంపొందించుటకు కృషి చేస్తుందని,మూఢనమ్మకాలు మరియు మూఢ విశ్వాసాలు రూపుమాపేల ,ప్రశ్నించేతత్వం పెంపొందించేలా చేస్తుందని.ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా ఇలా మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.ముఖ్య అతిథులను జేవీవీ నాయకులు సన్మానించి, జ్ఞాపికలు అందించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మొదటి బహుమతి గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఏనుగుమర్రి, సాధించింది.ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్యాపలి,తృతీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జలదుర్గం అదేవిధంగా ప్రైవేటు విభాగంలో శ్రీ సరస్వతి శిశుమందిరం ప్యాపిలి మొదటి బహుమతి,ప్రియ సిమెంట్స్ లిమిటెడ్ ఉన్నత పాఠశాల రాచర్ల ద్వితీయ బహుమతి పొందారు.పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతితో పాటు సర్టిఫికెట్ కూడా అందించారు. కార్యక్రమంలో జేవీవీ డోన్ డివిజన్ అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి,నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు అబ్దులు లతీఫ్,యూటీఎఫ్ ప్యాపిలి మండల అధ్యక్షులు రాజేంద్ర,రమేష్ నాయుడు,అమీర్ బాషా,శివయ్య,మద్దయ్య నాయుడు,మద్దిలేటి,ప్రతాప్ రెడ్డి,వెంకట రమణ,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ సి డి సి సర్వే ప్రతి ఇంటికి చేయండి



**ప్రజాజ్యోతి న్యూస్- ప్యాపిలి సెప్టెంబర్ 11** ప్యాపిలి వైద్యాధికారి డాక్టర్. రాహుల్ ప్యాపిలి పట్టణం లోని3,4 సచివాలయములను సందర్శించి ఎల్ సి డీ సి (లెప్రసీ కేసు డిటెక్షన్ కంపెయిన్ ) సర్వే ను పరిశీలించి శరీరం పైన స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, బొడపలు, తిమ్మిర్లు మొదలగు లక్షణాలు ఉంటే అనుమానిత కుష్ఠ వ్యాధి గా గుర్తించి ఆసుపత్రి కి రెఫెర్ చేయాలని అక్కడ నిర్ధారణ చేసి మల్టీ డ్రగ్ తెరఫీ మందులు చికిత్స తీసుకొంటే పూర్తి గా నయం అవుతుంది ఈ మందులు ఉచితం. సర్వే ప్రతి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను అడిగి వివరాలు చెకరించాలి అని, అ ఇంటిలో వెళ్ళి నప్పుడు లేకుంటే మళ్లి ఇంటిని సందర్శించాలి అని,ఈ నెల 24 వ తేదీ వరకు 15 రోజులు సర్వే చేయాలి అని, అంగన్వాడీ కేంద్రం ను సందర్శించి పిల్లల ఆరోగ్య వివరాలు అడిగి, ఒక కేసు ను డి ఈ ఐ సి నంద్యాల కు రెఫెర్ చేశారు .అనంతరం రాఘవేంద్ర గౌడు ఆరోగ్య విద్యా భోదకుడు ప్రపంచ ఆత్మహత్య ల నివారణ దినం పురస్కరించుకొని మాట్లాడుతూ జీవితం చాలా విలువైనది,ప్రతి సమస్య ను సామరస్యంగా పరిష్కరించు కోవాలని, నిరాశా నిస్పృహలకు గురికాకూడదు అని, అలాంటి సమస్యలు కలిగినప్పుడు కుటుంబ సభ్యులు వారిని ఒంటరిగా వదలకుండా వారితో సంబాచిస్తూ ఉండాలి.మానసిక వైద్యులను సంప్రదించాలి తగిన చికిత్స తీసుకోవాలి. టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు కాల్ చేస్తే మానసిక వైద్యులు వారి సమస్యలకు పరిస్కారం చూపుతారు అని తెలపడం జరిగింది.కార్యక్రమం లో పర్యవేక్షకులు మనోహర్ రెడ్డి, ఎం ఎల్ ఎచ్ పి మల్లేశ్వరి,ఏ ఎన్ ఎం శోభా, అరుణ భాయ్, ఆశ కార్యకర్తలు, మేల్ వాలెంటీర్స్,ప్రజలు పాల్గొన్నారు

## చెకుముకి ప్రతిభ పరీక్షలో ద్వితీయ స్థానం దక్కించుకున్న స్వర్ణభారతి విద్యార్థులు



**తాళ్లపూడి,సెప్టెంబర్ 11, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు జడ్పీహెచ్ హైస్కూల్ లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్షల్లో ధర్మవరం స్వర్ణభారతి స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు.ఇల్లూరి రేష్మ, తాడి భార్గవ్, సత్యం యుగంధర్ లు మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. సైన్స్ అంశాలపై నిర్వహించిన ఈ పోటీల్లో వారు ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు తెచ్చారు.విజయం సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం స్వర్ణభారతి స్కూల్ కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణరాజు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# ఎల్ఎల్సీ నీటి చౌర్యం పై ప్రభుత్వానికి వాస్తవాలు తెలపండి

**జలమండలి ఎస్ఇ కి తెలుగు రైతు సంఘం అధికార ప్రతినిధి సాయిబాబా వినతి..**

**కౌతాళం సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** తుంగభద్ర దిగువ కాల్వకు రావలసిన కోటా నీటి లో జరుగుతున్న అన్యాయంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తుంగభద్ర బోర్డు కు వాస్తవాలు తెలియజేస్తూ నీటి చౌర్యాన్ని వివరిస్తూ లేఖలు రాయాలని తీసుకోవాల్సిన చర్యలను వివరించాలని తెలుగు రైతు సంఘం జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబు కర్నూలు జిల్లా జలమండలి ఎస్ ఈ శైలేశ్వర్ కు ప్రత్యేకంగా విన్నవించారు.ఈ మేరకు శుక్రవారం ఆదోని ఎల్ఎల్సీ ఈ ఈ కార్యాలయంలో ఎస్సీ ని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు సాయిబాబు పేర్కొన్నారు. ప్రధానంగా తుంగభద్ర డ్యామ్ లో ఎల్ఎల్సీ కి ప్రతిరోజు 2400 క్యూసెక్కుల నుండి 2300 క్యూసెక్కుల వరకు నీటిని సరఫరా చేస్తున్నారని అయినా కూడా ఆంధ్ర సరిహద్దు ఎల్ఎల్సీ కాల్వ 250 కిలోమీటర్ల వద్ద కేవలం 300 క్యూసెక్కులు మాత్రమే నీరు ప్రవహిస్తున్నాయని వివరించారు. ఆంధ్ర కోట నీరు 570 క్యూసెక్కులు రావాల్సి ఉన్న కేవలం 300 క్యూసెక్కులు రావడం ఏమిటని ప్రశ్నించారు. కర్ణాటక ప్రాంతంలో సుమారు 2000 క్యూసెక్కుల నీరు చౌర్యానికి గురవుతున్నాయని అక్కడి రైతులు ఆంధ్ర వాటా నీటిని సైతం అక్రమంగా వాడుకుంటున్నారని అయినా కర్ణాటక ప్రభుత్వం గానీ బోర్డ్ గాని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఇలాగే పట్టించుకోకపోతే భవిష్యత్తులో తాగునీరు కూడా రాని పరిస్థితి ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకైన నీరు అందించాలని రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.గతంలో కూడా ఇలాంటి పరిస్థితులు వచ్చాయని అప్పట్లో కాలువపై తుంగభద్ర బోర్డు కేంద్ర సిఆర్పిఎఫ్ బలగాలను కాల్వపై గస్తీ ఏర్పాటు చేసి ఆంధ్ర వాటాను సరఫరా చేశారని ఆయన గుర్తు చేశారు అందువల్ల ఇప్పటికైనా జిల్లా జలమండలి శాఖ అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో ఎల్ఎల్సీ కి జరుగుతున్న అన్యాయంపై కేటాయించిన కోటా నీటిలో జరుగుతున్న చౌర్యంపై వీటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను గురించి ప్రధానమంత్రికి, కేంద్ర జలమండలి శాఖ మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కి , తుంగభద్ర బోర్డు చైర్మన్ కు , తుంగభద్ర బోర్డు అధికారులకు ప్రత్యేక లేఖలు రాయాలని ఆయన విన్నవించారు.ఈ మేరకు లేఖలు రాస్తామని ఎస్ ఈ శైలేశ్వర్ హామీ ఇచ్చారని సాయిబాబు స్పష్టం చేశారు.



# కాశిపట్నం. చిలకలగెడ్డ గ్రామాల నది జలాల నుండి అక్రమ ఇసుక దోపిడీ

**పట్టించులోని రెవిన్యూ అధికారులు**
**అధికారుల పర్యవేక్షణలోనే అక్రమ రవాణా సాగుతోందని ఆరోపణలు.**

**అనంతగిరి మండలం సెప్టెంబర్ 11. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం.కాశీ పట్టణ పరిధిలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పగల పూటే కాకుండా రాత్రి వేళల్లో ఎక్కువగా ఇసుకను అక్రమంగా తరలిస్తూ కొందరు మైదాన ప్రాంత వ్యాపారులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు అధికారుల కళ్ళముందే అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న ఏమాత్రం పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. కాశీపట్నం నది నుండి విచ్చలవిడిగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. వాగులు, నదీ పరివాహక ప్రాంతాల నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తవ్వి ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో సహజ వనరులకు నష్టం వాటిల్లడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు.**

ఇసుక అక్రమ రవాణాపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలపై అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసితనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఇసుక దోపిడీకి అడ్డుకట్ట వేసి, అక్రమంగా తరలిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇది ఈ విధంగా ఉండగా కాశీపట్నం. చిలకలగెడ్డ. జిలుగులపాడు గ్రామాల నదీ జలాల నుండి సంవత్సరాల తరబడి నుండి ఇసుక అక్రమంగా తరలిపోతుంది విచ్చలవిడిగా ఇసుక దోపిడి చేసి మైదాన ప్రాంతాలకు తరలించడం వల్ల స్థానిక ప్రజానీకానికి నిర్మాణాలకు ఇసుక లభించడం లేదు ఎటువంటిరుసుము చెల్లించడం గాని అనుమతులు గాని ఉండవు. ఈ విషయంపై అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# అటవీ సంరక్షణకు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**ఘనంగా జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం**
**నెల్లిపాక రేంజ్ కార్యాలయంలో అమరులకు ఘన నివాళి**
**ప్రకృతి వనరులను కాపాడటమే నిజమైన శ్రద్ధాంజలి: అధికారులు**

**ఎటపాక, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** అటవీ సంపద, వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన అటవీ అమరవీరుల త్యాగాలు భావితరాలకు నిత్య స్ఫూర్తిదాయకమని పలువురు అధికారులు కొనియాడారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక నెల్లిపాక అటవీ రేంజ్ కార్యాలయంలో ప్రత్యేక సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి పీవీవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ, సహజ వనరులు, జీవవైవిధ్యాన్ని కాపాడే క్రమంలో అటవీ శాఖ సిబ్బంది ప్రాణాలకు తెగించి విధులను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. అటవీ సంపదను రక్షించుకోవడం కేవలం శాఖాపరమైన బాధ్యతే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి పౌర బాధ్యత అని స్పష్టం చేశారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని పర్యావరణాన్ని అందించాలంటే అడవులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అడవుల్లో అక్రమ కలప రవాణా, వేట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎప్పటికప్పుడు అరికడుతూ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక ఫారెస్ట్ రేంజ్ అధికారి పీవీవీఎస్ఎన్ మూర్తి, డీఆర్ఓ అశ్విని కుమార్, నల్లకుంట ఎఫ్ఎస్ఓ పి. శేఖర్‌రావు, తునికిచెరువు ఎఫ్ఎస్ఓ ఏ. సతీష్‌కుమార్, నెల్లిపాక ఎఫ్ఎస్ఓతో పాటు పలువురు బీట్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొని అమరవీరుల సేవలను స్మరించుకున్నారు.





# ఆళ్లగడ్డ :విద్యార్థిని చెప్పుతో కొట్టి అవమానపరిచిన జడ్ పి ఎచ్ ఎస్ హైస్కూల్ ఎచ్ ఎం మురళి ని తక్షణమే సస్పెండ్ చేయాలి

**నంద్యాల (ఆళ్లగడ్డ)సెప్టెంబర్=11 ప్రజజ్యోతి** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, విద్యార్థిపై చెప్పుతో దాడి చేసి తీవ్రంగా అవమానించి మానసిక క్షోభకు గురిచేసిన పాలసాగరం జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిని తక్షణమే సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ ఎఫ్ ఐ) జిల్లా సహాయ కార్యదర్శి లతీఫ్ డిమాండ్ చేశారు సమస్యలపైన ఆళ్లగడ్డ మండల విద్యాశాఖ అధికారి శోభా గారికి వినతిపత్రం ఇవ్వడజరిగింది ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి లతీఫ్ ఆళ్లగడ్డ మండల్ అధ్యక్షులు మున్నా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ లోని పాలసాగరం నందు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు (ఎచ్ఎం) వ్యవహరిస్తున్న తీరు అత్యంత బాధ్యతారహితంగా, చట్టవిరుద్ధంగా మరియు విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా పరిణమించింది. పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు దీర్చి మార్గదర్శకంగా ఉండాల్సిన హెచ్ఎం గారే స్వయంగా తోటి విద్యార్థుల సమ్మంలో ఒక విద్యార్థిని చెప్పుతో కొట్టి, అత్యంత హేయంగా మరియు అవమానకరంగా ప్రవర్తించడని అయనపై చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే బాలల హక్కుల పరిరక్షణ చట్టం (ఐఎస్ ఎ) మరియు భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్ ) నిబంధనల ప్రకారం చిన్నపిల్లలపై శారీరక దాడి చేసి వారిని హింసించి మరియు పదమందిలో పరువు తీసిన ఎచ్ఎం పైన పి ఒసి ఎస్ ఒమరియు జెజె ఎ (జువైనల్ జస్టిస్ యాక్ట్ ) ప్రకారం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మైనర్ విద్యార్థులను శారీకకంగా లేదా మానసికంగా హింసించడం నేరపూరిత చర్య అయినప్పటికీ, హెచ్ఎం గారే ఈ దుశ్చర్యకు పాల్పడటం విదారకరం అని తెలిపారు ఈ సంఘటన కారణంగా సదరు విద్యార్థి తీవ్రమైన మానసిక ఆందోళనకు, కుంగుబాటుకు గురయ్యాడు. “తోటి విద్యార్థులందరి ముందు నన్ను చెప్పుతో కొట్టి అవమానించారు అనే తీవ్రమైన క్షోభతో ఆ విద్యార్థి మనోవేదనకు గురై ఒకవేళ ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయం తీసుకున్నా, లేక తన ప్రాణాలు కోల్పోయినా దానికి పూర్తిగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడే (ఎచ్ ఎం) పూర్తి సైతిక మరియు చట్టపరమైన బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు మరియు ఇతర సమస్యల గురించి విన్నవించినా కనీసం పట్టించుకోకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. కాబట్టి, విద్యార్థిన చెప్పుతో కొట్టి మానసికంగా హింసించి, ఆత్మహత్యాయత్నానికి లేదా ప్రాణహాని జరిగే పరిస్థితికి కారణమవుతున్న అట్టి ప్రధానోపాద్యాయుడిని విధులనుండి తక్షణమే సప్పెండి చేయాలి. ఈ ఘటనపై సమగ్ర విచారణ అరిపి చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు తక్షణమే ఎచ్ ఎం గారిని సస్పెన్షన్ చేయకుంటే విద్యార్థి సంఘాలు మరియు బాదితుల తరపున జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ కార్యాలయాలను అశ్రయించి తీవ్రమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు మున్నా, కార్యదర్శి లతీఫ్ నాయకులు ప్రసాద్, బాబు, సంతోష్, పాల్గొన్నారు



# కల్పిత నాయకుడు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని అడ్డుకుంటాం

## న్యాయవాది హైకోర్టు బీసీవి శివరామకృష్ణ

**పెనుగొండ: ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 11:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ పట్టణ నందు న్యాయవాది హైకోర్టు బహుజన చైతన్య వేదిక శివరామకృష్ణ తన బృందంతో ఆర్ అండ్ బి అతిథి గృహం నందు సమావేశమై ఈనెల 18వ తేదీన హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతిలో కల్పిత నాయకుడు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని భారీ ఎత్తున అడ్డుకుంటామని పేర్కొనడం జరిగినది అంటరాని దేశంలో పుట్టి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిన్ననాటి నుండి అనేక వివక్షతలను ఎదుర్కొని తాను అనుభవించిన అవమానాలను వివక్షతను భవిష్యత్ తరాలు వారు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో అనేక ఉద్యమాలు పోరాటాలు సాంఘిక సంస్కరణలు మరియు భారత రాజ్యాంగం అనే చట్టం ద్వారా అనేక హక్కులు అవకాశాలు కల్పించి ఈ దేశంలోని బడుగు బలహీన వర్గాలు గౌరవంగా జీవించే పరిస్థితులు కల్పించిన విశ్వ జ్ఞాని రాజ్యాంగ నిర్మాత సమాన హక్కుల సాధకుడు సామాజిక ఉద్యమ నేత ఈ దేశ తొలి న్యాయశాఖ మంత్రి రాజనీతిజ్ఞుడు భారతరత్న డాక్టర్ బావ అంబేద్కర్ పై ఒక కట్టు కథతో కల్పిత నాయకుడనే పుస్తకాన్ని అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అణిచివేయాలనే దురాలోచనతో అనేక ప్రయత్నాలు ద్వారా ఈ దేశంలో కోట్లాది హృదయంలో కొలువైన అంబేద్కర్ నినాదాన్ని తగ్గించాలని ప్రయత్నం మూర్ఖత్వం అవుతుందని ఈ సందర్భంగా శివరామకృష్ణ పేర్కొనడం జరిగినది తప్పకుండా ఉమ్మడి జిల్లాల్లోని అంబేద్కర్ వాదులు బహుజన వాదులు మేధావులు విజ్ఞానవంతులు విద్యావేత్తలు కొలు కళాకారులు ప్రతి ఒక్కరూ 18 వ తేదీ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని అడ్డుకొని కల్పిత నాయకుడు పుస్తకాన్ని రద్దు చేయాలని



డిమాండ్తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని ఈ సందర్భంగా శివరామకృష్ణ పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు రొద్దం బాబు ప్రసాద్ మునిమడుగు నరసింహులు చల్లపల్లి ఈశ్వర్ పెనుగొండ అడ్రస్ రంగేపల్లి కదిరప్ప కోనాపురం కొల్లప్ప కోనాపురం మారుతి ప్రసాద్ ఆంజనేయులు 2000 కురువండ్లపల్లి మల్లీ గౌరాస్పల్లి నరేష్ బూచెర్ల వెంకటేష్ హరిపురం నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# సైనికుల్లా పోరాడదాం... స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురేద్దామని పిలుపునిచ్చిన... మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి

**నంద్యాల :సెప్టెంబర్=11ప్రజాజ్యోతి** నంద్యాల గడ్డపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గర్జించిన తీరు చూస్తే ఇదే ప్రశ్న ప్రతి ఒక్కరి గుండెల్లో మెదులుతుంది. నంద్యాల చాబోలు రోడ్డులోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన వైఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం కేవలం ఒక రాజకీయ సమావేశం కాదు... అధికార కూటమి ప్రభుత్వ మోసాలపై ఉవ్వెత్తున ఎగసిపడ్డ ఆగ్రహజ్వాల! కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్సీపీ సీఈసీ సభ్యుడు పీపీ నాగిరెడ్డి, వైసీపీ డోన్ నియోజకవర్గ పరిశీలకుడు పీపీ మధుసూధన్ రెడ్డి హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ....అధికారంలోకి వచ్చి కోటలు కడతామన్నారు... నేడు ప్రజలను కన్నీళ్లలో ముంచేశారు! ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన చంద్రబాబు అండ్ కో, నేడు అధికారంలోకి వచ్చాక ఆ పథకాలన్నింటినీ అటకెక్కించారు. రాష్ట్రంలో వర్షాలు కురక కరువు తాండవిస్తుంటే, కనీసం తాగు, సాగునీరు కూడా ఇవ్వలేని అసమర్థ స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. రైతన్నలు రోడ్డెక్కి పోరాటం చేస్తే తప్ప నీళ్లు విడుదల చేయని ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం సంపద సృష్టించే పేరుతో ప్రజలను దోచుకోవడమే నేటి పాలకుల ఏకైక అజెండాగా మారిందని ఆరోపించారు. డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా నియామకాల మోసాల పై ప్రశ్నిస్తే నోరు మెదపని ఈ ప్రభుత్వానికి ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారన్నారు.

**కార్యకర్తలే పార్టీకి ఊపిరి... భయపడే ప్రసక్తే లేదు!**

శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు కార్యకర్తలే పార్టీకి బలమని, కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం దక్కుతుందని భరోసానిచ్చారు. పోలీసుల పేరుతో, అధికారుల పేరుతో వైసీపీ శ్రేణులను భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదు. ఓవరాక్షన్ చేస్తున్న ప్రతి ఒక్కరి పేర్లు రాసి పెట్టుకోండి... భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

**సైనికుల్లా కదిలిపోదాం... స్థానిక సంస్థల పీఠం కైవసం చేసుకుందాం!**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా, ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా రణరంగంలోకి దూకాలని, ఇంటింటికీ, ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను, వైఫల్యాలను ఎండగట్టాలని ఆదేశించారు. నంద్యాల గడ్డపై వైఎస్సార్సీపీ జెండాను రెపరెపలాడించే వరకు నిద్రపోయేది లేదని. విజయం మనదే... సమర శంఖం పూరించండని వైసీపీ శ్రేణులకు పిలుపు నిచ్చారు! . వైసిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సాయినాథ్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, కల్లూరి రామలింగారెడ్డి, పిపి మధుసూదన్ రెడ్డి శ్రీశైలం నియోజకవర్గం పరిశీలకుడు, నంద్యాల నియోజకవర్గ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ సభ్యులు తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పురుషోత్తం రెడ్డి విజయ శేఖర్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, నంద్యాల, గోస్పాడు ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, వైసీపీ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, నంది రైతు సమైక్య అధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య,లీగల్ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి , అసెంబ్లీ గ్రీవియన్స్ అధ్యక్షుడు వివేకానంద రెడ్డి, జిల్లా వైసీపీ మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్,






జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, వైసీపీ జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టి.వి రమణ, వైసీపీ రాష్ట్ర ర్ సెల్ జనరల్ సెక్రటరీ శంకర్ నాయక్, వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి ఆంజనేయులు, వైసీపీ మండల అధ్యక్షులు బసవేశ్వర రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు ప్రహల్లాద రెడ్డి, ఆర్.వి. సుబ్బారెడ్డి, నెరవాటి సత్యానారాయణ, వైసీపీ జిల్లా సెక్రటరీ దేవనగర్ బాషా, మాజీ కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, వార్డు ఇంచార్జ్ లు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో అక్రమంగా తరలిస్తున్న 7 ఎద్దుల గుర్తింపు

## వాహనం స్వాధీనం, ఒకరి అరెస్ట్

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండల పరిధిలోని జాతీయ రహదారి (16) పై శుక్రవారం అక్రమంగా తరలిస్తున్న 7 ఎద్దులను గొల్లప్రోలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... ఎన్ హెచ్ 16 రోడ్డు మార్గంలో బొలేరో వాహనంలో పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు గొల్లప్రోలు ఎస్ఐ ఎన్. రామకృష్ణకు సమాచారం అందింది. దీంతో ఆయన తన సిబ్బందితో కలిసి ఉదయం 9:30 గంటల సమయంలో వన్నెపూడి జంక్షన్ సమీపంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో కత్తిపూడి వైపు నుండి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న ఒక బొలేరో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఆ వాహనంలో 7 ఎద్దులను వాటికి అత్యంత అసౌకర్యంగా ఉంచి రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం, రాయపుర అగ్రహారం



గ్రామానికి చెందిన నంబారు రాము (21) అనే యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా... విజయనగరం జిల్లా అలమండ గ్రామం నుండి కాకినాడ జిల్లా జగ్గంపేట వైపు ఈ ఎద్దులను తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడు.




పోలీసులు ఏడు ఎద్దులతో పాటు బొలేరో వ్యాన్ను స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, స్వాధీనం చేసుకున్న పశువులను సంరక్షణ నిమిత్తం స్థానిక గోశాలకు తరలించినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

# పాఠశాలకు సైకిల్ షెడ్ విరాళం.. ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటుకు స్థలం సిద్ధం

**దాత దాసం అచ్చిరాజును సత్కరించిన పాడా పీడీ శివరామప్రసాద్**

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** తాటిపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల స్థలదాత దాసం అచ్చిరాజు తన సొంత నిధులు రూ. 3.06 లక్షలతో నూతనంగా నిర్మించిన సైకిల్ షెడ్ను పాడా పీడీ శివరామ ప్రసాద్ పరిశీలించారు. శుక్రవారం ఆయన తాటిపర్తి గ్రామానికి చేరుకుని పాఠశాల ఆవరణలోని షెడ్ను క్షుణ్ణంగా వీక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని నాగమణి, ఉపాధ్యాయులు పీడీకి పలు వివరాలు తెలియజేశారు. ప్రస్తుతం సుమారు రూ. 10 కోట్ల విలువ చేసే పాఠశాల స్థలాన్ని కూడా గతంలో దాత దాసం అచ్చిరాజు, ఆమె భర్త రామచంద్రరావు దంపతులే సమకూర్చారని ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దాతల ఉదార స్వభావానికి అభినందనలు తెలిపిన పీడీ, వెంటనే అచ్చిరాజు నివాసానికి వెళ్లి ఆమెను అభినందించారు.ఈ సందర్భంగా దాత అచ్చిరాజు పీడీ శివరామ ప్రసాద్తో మాట్లాడుతూ.. గ్రామం నడిబొడ్డున తమకు రూ. 2 కోట్ల విలువైన పాతిక (25) సెంట్ల స్థలం ఉందని, అందులో పేద ప్రజల కోసం ప్రభుత్వ వైద్యశాల నిర్మించాలని కోరారు. ఇక్కడ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల ఉన్న మరో 10 గ్రామాల పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతాయని ఆమె పీడీ దృష్టికి తెచ్చారు. ఈ ప్రతిపాదనపై పీడీ సానుకూలంగా స్పందిస్తూ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మొగలి రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** మోటార్ సైకిల్ ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం జి. రాగంపేట గ్రామానికి చెందిన పెన్నాడ గోవిందు (77) ఈ నెల 3వ తేదీ ఉదయం తన ప్లేజర్ స్కూటర్పై అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనానికి బయలుదేరారు. గొల్లప్రోలు మండలం జాతీయ రహదారి 216 పై చెందుర్తి గ్రామానికి వెళ్లే సెంటర్, వ్యవసాయ మార్కెట్ చెక్పోస్ట్ సమీపంలోకి వచ్చేసరికి వెనుక నుంచి అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన పల్సర్ మోటార్ సైకిల్ ఆయన స్కూటర్ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గోవిందు రోడ్డుపై పడిపోవడంతో తలకు, కుడి కంటిపై, బుగ్గపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, హైవే మొబైల్ పోలీసుల సహాయంతో ఆయనను మొదట పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి 11:19 గంటల సమయంలో ఆయన మృతి చెందారు. మృతుడు గతంలో సర్వరాయ టెక్స్టైల్స్లో పనిచేసేవారని, ఆయనకు ముగ్గురు కుమారులు ఉన్నారని పోలీసులు తెలిపారు. గొల్లప్రోలు ఏఎస్ఐ వి. త్రినాధరావు కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. గొల్లప్రోలు ఎస్సై ఎన్. రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## దుర్గాడ శివాలయంలో వైభవంగా శ్రావణ అమావాస్య, ఆఖరి శుక్రవారం పూజలు

**పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు**





**గొల్లప్రోలు, సెప్టెంబర్ 11:(ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో వేంచేసియున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణ మాస అమావాస్య, ఆఖరి శుక్రవారం పురస్కరించుకుని ప్రత్యేక వరలక్ష్మీ వ్రత పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ప్రతిష్ట జరిగి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న (స్వర్ణోత్సవ - బ్రహ్మోత్సవాలు) సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో భాగంగా ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరుల ఆధ్వర్యంలో తొలుత మహాగణపతి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఉమా రామలింగేశ్వర స్వామి వారికి విశేష అలంకరణలు చేశారు. అమ్మవారికి లలితా సహస్రనామాలతో కుంకుమార్చనలు జరిపారు.దుర్గాడతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు ఆలయ ప్రాంగణంలో కలశాలను ఏర్పాటు చేసుకుని భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ దేవి వ్రతాలు ఆచరించారు. అనంతరం వ్రత కథ చెప్పుకుని, తొమ్మిది పోగుల తోరాలను కుడిచేతికి ధరించి, అక్షతలు శిరస్సున దాల్చి స్వామి, అమ్మవార్లకు ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవికి పంచభక్ష్య పరమాన్నాలను నైవేద్యంగా సమర్పించారు.వేడుకల ముగింపులో స్వామి, అమ్మవార్లకు సప్త హారతులు, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. పూజలో పాల్గొన్న భక్తులకు లలితా సహస్రనామ పుస్తకాలను, లక్ష్మీదేవి రూపులను వితరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ సేవా సభ్యులు దగ్గరుండి పర్యవేక్షించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. శ్రావణ మాస ఆఖరి శుక్రవారం కావడంతో ఆలయ పరిసరాలు భక్తుల రాకతో, శివనామస్మరణతో పండగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్లో రంగాపురం విద్యార్థులకు ప్రథమ స్థానం

**మండల స్థాయి పోటీలో 50 మంది విద్యార్థుల పాల్గొనడం**




**బేతంచెర్ల:సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా మండల స్థాయి టాలెంట్ టెస్ట్ను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమాన్ని మండల విద్యాధికారి అబ్రహాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ ప్రారంభించారు.మండలంలోని మూడు ప్రైవేటు, 12 ప్రభుత్వ పాఠశాలల నుంచి మొత్తం 50 మంది విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం, సీతారామపురం విద్యార్థులు ద్వితీయ స్థానం, ముద్దవరం విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో శ్రీ నారాయణ విద్యార్థులు ప్రథమ, గ్రేస్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ, సెయింట్ ఆన్స్ విద్యార్థులు తృతీయ స్థానాలు సాధించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 27న నిర్వహించే జిల్లా స్థాయి పరీక్షకు హాజరు కానున్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి అబ్రహాం మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.జన విజ్ఞాన వేదిక కన్వీనర్ వై. మనోహర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకుని, ప్రతి విషయాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని సూచించారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ ఆధారాలతో కూడిన విషయాలను విశ్వసించేలా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. టాలెంట్ టెస్ట్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు వెంకటేశ్వర్లు, నాగరాజు, ఎం.నాగశేషుడు, మణిబాబు, సైన్స్ ఉపాధ్యాయులు సుశీల, సావిత్రమ్మ, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మాధురి విద్యాలయంలో ఘనంగా పర్యావరణ వినాయక ప్రతిమల తయారీ పోటీలు!

**మట్టి వినాయకుల తయారీలో విద్యార్థుల సృజనాత్మకతకు పదును.. విజేతలకు బహుమతులు అందజేసిన డైరెక్టర్ కదారి అంజలి**

**పర్యావరణ పరిరక్షణ సందేశంతో ప్రభుత్వ కార్యాలయాలకు మట్టి వినాయక ప్రతిమల పంపిణీ**









**గొల్లప్రోలు, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పండుగల సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే వస్తువులకు దూరంగా ఉండి ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని గొల్లప్రోలు మాధురి విద్యాసంస్థల డైరెక్టర్ కదారి అంజలి పిలుపునిచ్చారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గొల్లప్రోలు మాధురి విద్యాలయంలో విద్యార్థులకు పర్యావరణహిత మట్టి, కలర్ క్లేతో వినాయక ప్రతిమల తయారీ పోటీలను శుక్రవారం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. పిల్లల్లో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించడంతో పాటు, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని, మట్టి ,వివిధ రంగుల క్లేతో వినాయక ప్రతిమలను స్వయంగా తయారు చేశారు. తమ ఆలోచనలకు సృజనాత్మ కతను జోడిస్తూ వివిధ ఆకృతుల్లో అందమైన వినాయక ప్రతిమలను రూపొందించారు. చిన్నారులు ఎంతో ఆసక్తితో మట్టి వినాయకులను తయారు చేయడం, వాటికి రంగులు అద్దడం, ప్రత్యేక ఆకృతులను రూపొందించడం ఆకట్టుకుంది. విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులు అభినందించారు. పర్యా వరణహితంగా వినాయక ప్రతిమలను తయారు చేయడం ద్వారా ప్రకృతి పరిరక్షణపై విద్యార్థులకు ఆచరణాత్మక అవగా హన కలిగిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. పోటీల అనంతరం పాఠశాలలో నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో మాధురి విద్యాసంస్థల డైరెక్టర్ కదారి అంజలి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన వినాయక ప్రతిమలను పరిశీలించి, ప్రతిభ కనబరిచిన విజేతలకు మెమంటోలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ.. పర్యావరణ పరి రక్షణ అనేది కేవలం ఒక రోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి పర్యావరణానికి హాని కలిగించే ప్రతిమలకు బదులుగా మట్టి వినాయకులను ఉపయోగించడం వల్ల నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చని, ప్రకృతిని కాపాడేందుకు ఇది చిన్నదైనా ముఖ్యమైన అడుగు అని ఆమె పేర్కొన్నారు. చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో పర్యావరణ స్పృహను పెంపొందిస్తే భవిష్యత్తులో సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మట్టి వినాయక ప్రతిమల తయారీ పోటీల్లో ప్రైమరీ విభాగంలో 4వ తరగతి 'ఇ' విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.

ప్రథమ బహుమతి: హారిక సత్య -- 4వ తరగతి 'ఇ',
ద్వితీయ బహుమతి కుసుమ చంద్రిక -- 4వ తరగతి 'ఇ',
తృతీయ బహుమతి ప్రసన్న -- 4వ తరగతి 'ఇ',
హైస్కూల్ విభాగంలో విజేతలు అలాగే
హైస్కూల్ విభాగంలో కూడా విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుకున్నారు.
- ప్రథమ బహుమతి: రాముడు -- 9వ తరగతి 'ఎ',
ద్వితీయ బహుమతి అరుణ -- 6వ తరగతి 'సి',
తృతీయ బహుమతి తేజశ్రీ -- 6వ తరగతి 'ఐఐటీ'

విజేతలకు డైరెక్టర్ కదారి అంజలి మెమంటోలు, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి సృజనాత్మక, సామాజిక ప్రయోజన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. మాధురి విద్యాలయ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని తమ పాఠశాలకే పరిమితం చేయకుండా సమాజంలోకి తీసుకెళ్లడం విశేషంగా నిలిచింది. తాము స్వయంగా తయారు చేసిన పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను గొల్లప్రోలు పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు తీసుకెళ్లి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎం.ఆర్.ఓ., ఎం.డి.ఓ., ఎం.ఈ.ఓ., మున్సిపల్ కమిషనర్, పోలీస్ స్టేషన్ ఎస్ఐ, అలాగే గవర్నమెంట్ అర్బన్, రూరల్ హాస్పిటల్స్ వైద్యులకు విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. పర్యావరణహిత వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన మట్టి వినాయకులను ప్రభుత్వ అధికారులు, వైద్యులు ఆసక్తిగా స్వీకరించి వారిని అభినందించారు. చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణపై ఇంతటి అవగాహన ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. పండుగలను సంప్రదాయబద్ధంగా నిర్వహించడంతో పాటు ప్రకృతికి హాని కలగకుండా జరుపుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులు తమ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. వినాయక ప్రతిమల తయారీ పోటీతో పాటు మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు సామాజిక బాధ్యత, పర్యావరణ స్పృహ పెంపొందించేందుకు మాధురి విద్యాలయం చేస్తున్న కృషి ప్రశంసనీయం. పుస్తకాల ద్వారా విద్యను అందించడంతో పాటు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని పాఠశాల యాజమాన్యం తెలిపింది. పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విద్యార్థులు ముందుకు రావడం పలువురిని ఆకట్టుకుంది. మట్టి వినాయ కుల తయారీ, ప్రభుత్వ కార్యాలయాల్లో వాటి పంపిణీ ద్వారా "ప్రకృతిని కాపాడుకుందాం.. పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకుందాం" అనే సందేశాన్ని విద్యార్థులు చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉరవకొండలో విద్యుత్ కలసి వినతి పత్రాన్ని అందజేసిన ఉరవకొండ మండలం వైసిపి నాయకులు



**సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు** :- ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర పీఏసీ మెంబర్ శ్రీ.వై.విశ్వేశ్వర్ రెడ్డి అన్న గారి ఆదేశాలతో ఉరవకొండ మండల విద్యుత్ అధికారి ఏఈ గారిని కలిసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తులూరు అశోక్ కుమార్లిఉరవకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షులు ఎర్రి స్వామి రెడ్డి ఉరవకొండ రూరల్ మండల అబ్జర్వర్ డీష్. సురేష్ సమన్వయకర్త ఓబన్న నింబగల్లు ఎంపీటీసీ ఈశ్వర్ బీమా తదితరులు కలిసి విద్యుత్ ఏఈ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఉరవకొండ మండలానికి సంబంధించిన రైతులు మరియు ప్రజలకు విద్యుత్ సప్లై సరిగ్గా లేక రాత్రి సమయంలో ప్రజలు చానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం వర్షాలు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అరకోరగా హంద్రీనీవా హెచ్.ఎల్.సి నీళ్లు పోతున్నాయి. నీళ్లు వాడుకోవడానికి రైతులకు కరెంటు సరిగ్గా ఇవ్వడం లేదు తర్వాత బోర్లు బావులు కింద ఉన్న రైతులకు కరెంట్ సక్రమంగా రాకపోవడం వల్ల రైతులు చాలా నష్టపోతున్నారు అదేవిధంగా కరెంటు లో వోల్టేజ్ వల్ల మోటర్లు కాలిపోతున్నాయి తర్వాత విద్యుత్తు రాత్రి పూట కరెంటు తీయడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా త్రీ ఫేస్ కరెంటు రాత్రి పూట ఇవ్వడం వల్ల రైతులు పాము కాటుకు మరియు విద్యుత్తు షాక్ కు గురవుతున్నారు దీన్నీ దృష్టిలో ఉంచుకొని కరెంటు పగటిపూట త్రీ ఫేస్ కరెంటు ఇవ్వలివలసిందిగా రైతులు కోరుతున్నారు రైతులు ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఆదుకోవాలని ఉరవకొండ ప్రజలు రైతులు ఉరవకొండ విద్యుత్తు అధికారులకు విన్నవించు కుంటున్నాము అని పత్రిక విలేకరుల కు తెలిపారు.

# ఇంద్రపాలెంలో పోషణ మాసం, బాలల పరిరక్షణపై అవగాహన



**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** బాలలు ఆరోగ్యంగా, సురక్షితంగా ఎదగడానికి పోషకాహారం, బాలల హక్కులు, రక్షణ అంశాలపై అవగాహన అవసరమని జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్. లక్ష్మి సూచించారు. ఆమె ఆదేశాల మేరకు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సిహెచ్. వెంకట్రావు ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలోని ఉషోదయ పబ్లిక్ హైస్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు పోషణ మాసం , బాలల పరిరక్షణ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బేటీ బచావో--బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ జె. విజయ మాట్లాడుతూ, పోషణ మాసం కార్యక్రమాన్ని నెల రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జంక్ ఫుడ్కు దూరంగా ఉండి, సమతుల్యమైన మరియు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ చినబాబు మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించకపోతే భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. సాధ్యమైనంత వరకు ఇంట్లో తయారు చేసిన తాజా, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. బాలబాలికలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే చైల్డ్ హెల్ప్లైన్ 1098కు సమాచారం అందించాలని తెలిపారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి, భారతదేశాన్ని బాల్యవివాహ రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ప్యానల్ అడ్వకేట్ ఏసుబాబు బషీర్ మాట్లాడుతూ, విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన న్యాయ సలహాలు, సహాయం ఉచితంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. న్యాయ సహాయం అవసరమైనప్పుడు న్యాయ సేవా సంస్థలను ఆశ్రయించవచ్చని సూచించారు. చిన్న వయస్సులో చట్టపర మైన సమస్యలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులు తమ భవిష్యత్తుపై దృష్టి సారించి చదువులో ముందుకు సాగాలని సూచించారు. శిశు గృహ సోషల్ వర్కర్ లక్ష్మీ రేవతి మాట్లాడుతూ, ఎక్కడైనా వదిలివేయబడిన లేదా సంరక్షణ, రక్షణ అవసరమైన పిల్లలు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్లైన్ 1098కు సమాచారం అందించాలని కోరారు. అలాంటి పిల్లలకు అవసరమైన రక్షణ, సంరక్షణ కల్పించి, చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. అనంతరం విద్యార్థులతో బాల్యవి వాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, బాల్యవివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ మల్లికార్జున్, చైల్డ్ హెల్ప్లైన్ సిబ్బంది శిరీష, రాఘవ, మంజు, ఏఎన్ఎం ఝాన్సీ, మనీషా, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేబ్రోలులో ఘర్షణ: ఒకరిపై కుర్చీతో దాడి, తలకు తీవ్ర గాయం




**గొల్లప్రోలు, సెప్టెంబర్ 11**చేబ్రోలు గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ దాడిలో ఒక వ్యక్తి తలకు తీవ్ర గాయమై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గొల్లప్రోలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం సుమారు 3:15 గంటల సమయంలో చేబ్రోలు గ్రామంలోని యాదవుల రామాలయం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం మిగిలిన బియ్యం బస్తాలను కమిటీ సభ్యులు వేలం వేస్తుండగా, అదే గ్రామానికి చెందిన యలమంచిలి ఈశ్వరుడు అలియాస్ శివ అనే వ్యక్తి అక్కడికి వచ్చి బియ్యం బస్తాలను ఎందుకు వేలం వేస్తున్నారంటూ కమిటీ సభ్యులను ప్రశ్నించాడు. ఈ క్రమంలో అక్కడే ఉన్న అదే గ్రామానికి చెందిన ఇసరపు వీరబాబు (35, తండ్రి మాణిక్యం) అతనిని వారించేందుకు ప్రయత్నించాడు. దీనితో ఆగ్రహానికి గురైన యలమంచిలి ఈశ్వరుడు, అతని బంధువులైన యలమంచిలి రాముడు, యలమంచిలి శివ ముగ్గురూ కలిసి వీరబాబుపై చేతులతో దాడి చేసి గాయపరిచారు. అనంతరం ఈశ్వరుడు అక్కడ ఉన్న ఒక కుర్చీని తీసుకొని వీరబాబు తలపై బలంగా కొట్టడంతో అతనికి తీవ్ర రక్తగాయమైంది. గాయపడిన వీరబాబును వెంటనే పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై శుక్రవారం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లప్రోలు ఎస్ఐ ఎన్. రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలమూరు మండలంలో వినాయక నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు- ఆలమూరులో శాంతి కమిటీ సమావేశం.



**ఆలమూరు సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):**వినాయక చవితి నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండల కేంద్రం ఆలమూరులో శాంతి కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఆలమూరు ఎంపిడీవో ఆధ్వర్యంలో, ఎంపిడీవో కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఎమ్మార్వో, ఎస్సై లు హాజరయ్యారు. రాబోయే వినాయక చవితి నిమజ్జన ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమ నిబంధనల గురించి ఉత్సవ కమిటీ సభ్యులకు వివరంగా తెలియజేశారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు:**

- నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదని, సాంప్రదాయ వాయిద్యాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.
- విద్యుత్ స్తంభాలు, వైర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా చూడాలని ఆదేశించారు.
- శాంతిభద్రతలకు భంగం కలగకుండా అందరూ సహకరించాలని, మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు.
- నిమజ్జనానికి వెళ్లే మార్గాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.
- అనుమతి లేకుండా ఎవరూ విగ్రహాలు ఏర్పాటు చేయవద్దని, తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 56 పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

**: నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్**



**బేతంచర్ల:సెప్టెంబర్11(ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో 28 వార్డులకు సంబంధించి ఇటీవల ప్రకటించిన 56 పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాపై చర్చించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 28 వార్డులకు సంబంధించి 56 పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను రూపొందించామని, ఈ జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి సూచనలు, సలహాలు, అభ్యంతరాలను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపిన అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో నగర పంచాయతీ టీపీఓ శబరీష్, మేనేజర్ అబిదా బేగం, ఎలక్షన్ టీం సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ఆమదాలవలసలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం

**- మండల పార్టీ కేడర్ హాజరు కావాలి**

**- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**- మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జి చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో నేడు ఆమదాలవలసలో షుగర్ ఫ్యాక్టర్ రైల్వే గేటు దరిలో గల శారద కళ్యాణ మండపంలో స్తానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని పొందూరు మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి అన్నారు. పొందూరు మండలానికి చెందిన జెడ్పీటీసీలు ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ లు రాష్ట్ర ,జిల్లా మండల గ్రామ పార్టీ కార్యవర్గ సభ్యులు అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గొల్లప్రోలులో ఘనంగా మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు





## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరగాలి: మున్సిపల్ కమిషనర్ సంపతి దివిజ

**గొల్లప్రోలు, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, వారిలో సైన్స్ పట్ల ఆసక్తిని మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "చెకుముకి సైన్స్ సంబరాలు" గొల్లప్రోలులో శుక్రవారం ఘనంగా జరిగాయి. మెయిన్ రోడ్డులో గల బాలికల ఉన్నత పాఠశాల వేదికగా ఈ మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలను అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ పోటీల నిర్వహణపై జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థులను మూఢనమ్మకాల వైపు వెళ్లకుండా, ప్రతి అంశాన్ని శాస్త్రీయ కోణంలో ఆలోచించేలా చేయడమే ఈ సంబరాల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ మండల స్థాయి పోటీలలో గొల్లప్రోలు మండలం వ్యాప్తంగా ఉన్న 18 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిని జూనియర్స్, సీనియర్స్ విభాగాలుగా విభజించి, మొత్తం 28 టీములుగా ఈ టాలెంట్ టెస్ట్ పోటీలను నిర్వహించారు. పరీక్షల పరిశీలన విద్యార్థుల ప్రతిభను పరీక్షించేందుకు రూపొందించిన ఈ టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాన్ని మండల విద్యాశాఖ అధికారులు వెన్నా శ్రీనివాసరావు, బి. వెంకట శివప్రసాద్‌లు సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం వారు విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచేందుకు ఇలాంటి పరీక్షలు ఎంతో దోహదపడతాయని వారు ఈ సందర్భంగా కొనియాడారు.

**చదువే ప్రథమ ప్రాధాన్యత కావాలి: మున్సిపల్ కమిషనర్**

పోటీల అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకూడదు. ప్రతి విషయాల వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను తెలుసుకుంటూ, సైంటిఫిక్ టెంపర్‌ను అలవర్చుకోవాలి" అని పిలుపునిచ్చారు. విద్యార్థి దశలో చదువుకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలి, విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని ఆమె ప్రశంసించారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, పాఠశాల, మండల స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ సంపతి దివిజ, విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. విజేతల వివరాలను మండల చెకుముకి కన్వీనర్ అనిశెట్టి సీతారామరాజు ప్రకటిస్తూ, వీరు తదుపరి జరగబోయే జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. సీనియర్స్ విభాగం (ప్రభుత్వ పాఠశాలలు): ప్రథమ స్థానం – జిల్లా పరిషత్ హై స్కూల్, ఏకే మల్లవరం. సీనియర్స్ విభాగం (ప్రైవేట్ పాఠశాలలు): ప్రథమ స్థానం – శ్రీ గౌతమి స్కూల్, చేబ్రోలు. జూనియర్స్ విభాగం (ప్రభుత్వ పాఠశాలలు): ప్రథమ స్థానం – జిల్లా పరిషత్ హై స్కూల్, చేబ్రోలు. జూనియర్స్ విభాగం (ప్రైవేట్ పాఠశాలలు): ప్రథమ స్థానం – మాధురీ విద్యాలయ. ఈ సైన్స్ సంబరాల ముగింపు కార్యక్రమంలో జె వి వి జిల్లా గౌరవ అధ్యక్షులు దాడి పద్మనాభం, మండల అధ్యక్షులు ఏలేటి నాని బాబు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి పాపారావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చేతులూరి సూరిబాబు, దాసం గోవిందు రాజులు, ఎం.వి. సత్యనారాయణ, జి.ఎస్.ఎన్. మూర్తి, గంగాధర్, అలాగే మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాడపల్లిలో శ్రీనివాసం 2 నిర్మాణానికి రూ.12కోట్ల టీటీడీ నిధుల విడుదలపై టీటీడీ పాలకమండలి తీర్మానం





**ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే బండారును సత్కరించిన వాడపల్లి దేవస్థానం చైర్మన్ మరియు సభ్యులు.**

**ఆలమూరు సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. వాడపల్లిలో శ్రీనివాసం 2 నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.12 కోట్లు విడుదల నిమిత్తం టీటీడీ పాలక మండలి తీర్మానం చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి పాలకమండలి సమావేశం పూర్తయిన అనంతరం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, పాలకమండలి సభ్యులు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఎమ్మెల్యేను కలిసి టీటీడీ పాలకమండలి తీర్మానం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఇందుకు కృషిచేసిన ఎమ్మెల్యే బండారును వారు సత్కరించారు. పాలకమండలి సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను ఆయనకు వివరించారు. ఆలయం వద్ద భక్తులకు తిరునామం పెట్టడానికి మరియు భక్తులు పాదరక్షలు భద్రత కోసం వసూలు చేస్తున్న రుసుమును పూర్తిగా తొలగించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనను అమలు చేస్తున్నట్లు వారు ఎమ్మెల్యేకు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఇకనుంచి ఆయా రుసుములు పూర్తిగా తొలగిస్తున్నట్లు, ఉచితంగా ఆయా సౌకర్యాలు ఇక నుంచి అందించనున్నట్లు పాలకమండలి సమావేశం నిర్ణయించడం జరిగిందన్నారు. దీనిపై ఎమ్మెల్యే బండారు హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాసం 2 నిర్మాణానికి టీటీడీ నిధులు మంజూరు చేయుటకు టీటీడీ పాలక మండలి తీర్మానం ఆమోదించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆలయం వద్ద ఏర్పాటుచేసిన టిక్కెట్టు ధరలు తదితర ధరలన్నీ గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసినవేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని అలాగే కొనసాగిస్తుందని, ఇప్పుడు తిరునామం, పాదరక్షల భద్రత కోసం పూర్తిగా రుసుమును తొలగించడం భక్తులకు మరింత సౌకర్యం కలిగిస్తుందన్నారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం-ఎమ్మెల్యే సత్యప్రభ

**--ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరణ..**

**--టీడీపీ సమీక్షలో పార్టీ బలోపేతంపై ఎమ్మెల్యే సత్యప్రభ దిశానిర్దేశం**

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచించారు. ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్‌తో పాటు నియోజకవర్గ స్థాయి టీడీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజా దర్బార్‌కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు. ఒక్కొక్కరి సమస్యను ఓర్పుగా విన్న ఎమ్మెల్యే.. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు చేపట్టారు. తక్షణ పరిష్కారం సాధ్యం కాని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి టీడీపీ సమీక్షా సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే చర్చించారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా ఒక కుటుంబంలా ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు.




ఇంకా పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోని అర్హులను గ్రామస్థాయిలో గుర్తించి వారిని సచివాలయాలకు తీసుకెళ్లి దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఎమ్మెల్యే సత్యప్రభ కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్, ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, అమరాది వెంకటరావు, తమరాల సత్యనారాయణ, సత్యంశెట్టి సీతబాబు, యువ నాయకులు అంబటి బుజ్జి, మంతెన వెంకటరమణ, రామిశెట్టి లోవరాజు, మిరియాల శ్రీను, అడ్డాల త్రిమూర్తులు, పంచాది వీరబాబు, తూము కొండబాబు, పోల్నాటి భగవాన్, లొండ లోవరాజు, ఇళ్ల అప్పారావు, బొండాడ నారాయుడు, కొప్పన నాని, సుంకర భవాని, దాకరపు కృష్ణ, పల్లా గోపి, యర్రాబత్తుల గోవిందునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు మున్సిపాలిటీ ముసాయిదా పోలింగ్ స్టేషన్లపై రాజకీయ పార్టీలతో కమిషనర్ సమావేశం"



**గొల్లప్రోలు, సెప్టెంబర్ 11: (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పురపాలక సంఘం పరిధిలోని 23 వార్డులకు సంబంధించి రాబోయే ఎన్నికల నిమిత్తం ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాను విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ దీవిజ సంపతి తెలిపారు. కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అనుమతితో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ ముసాయిదా జాబితాను సిద్ధం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై శుక్రవారం గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ మీటింగ్ హాల్ నందు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించామని, ఈ ముసాయిదా జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి సూచనలు, సలహాలు, అభ్యంతరాలను స్వీకరించినట్లు తెలిపారు. వచ్చిన సూచనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రతినిధులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## గణేశ ఉత్సవ కమిటీలు పోలీసుల అనుమతి తీసుకోవాలి.

**సమన్వయ సమావేశంలో పోడూరు తహసీల్దార్ సూచన.**



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 11.** పోడూరు మండలంలోని గ్రామాలలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవడానికి, గణేష్ నిమజ్జనం ఊరేగింపులకు ఆయా ఉత్సవ కమిటీలు ముందుగానే పోలీసు వారి నుండి అనుమతులు పొందాలని తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం పోడూరు మండలంలోని గ్రామాలలోని గణేష్ ఉత్సవ కమిటీలతో జరిపిన సమన్వయ సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పోడూరు మండలం లోని వివిధ గ్రామాలలో పందిళ్ళు వేసి గణేశుని ప్రతిమలు ప్రతిష్టించి ఉత్సవాలు జరిపేవారు లౌడ్ స్పీకర్లు, డీజేల ద్వారా శబ్ద కాలుష్యం లేకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జనం రోజున ఊరేగింపులలో ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పందిళ్ళ నిర్వహణ, చందాల వసూళ్లు, మొదలగు విషయాలలో విమర్శలకు అవకాశం ఇవ్వరాదని, ఉత్సవ పందిళ్లలో ఎటువంటి అక్రమ విద్యుత్తును ఉపయోగించరాదని ఉత్సవ కమిటీలకు తహసీల్దార్ సూచించారు. ఈ సమావేశంలో పోలీసులు, తహసీల్దార్, ఎంపీడీఓ ఆఫీసు సిబ్బంది ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ ఘనంగా



**బేతంచర్ల: సెప్టెంబర్11(ప్రజా జ్యోతి)** మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో తిరుచ్చి ఉత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా స్వామివారి పల్లకి సేవను దేవస్థానం డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారిని పల్లకిలో విశేషంగా అలంకరించి ఆలయ పరిసరాల్లో ఊరేగింపు నిర్వహించారు. పల్లకి సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేవస్థానం సిబ్బంది ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## గజ్జనపూడి శ్మశాన వాటికకు ప్రహారీ గోడ నిర్మించాలి

**--ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు వినతి పత్రం అందించిన టీడీపీ నేత దాకారపు కృష్ణ**




**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి గ్రామంలోని హిందూ శ్మశాన వాటిక చుట్టూ ప్రహారీ గోడ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్తులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను కోరారు. ప్రత్తిపాడులో ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు దాకారపు కృష్ణ గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దాకారపు కృష్ణ మాట్లాడుతూ గతంలో గ్రామానికి చివరన ఉన్న హిందూ శ్మశాన వాటిక ప్రస్తుతం గ్రామం విస్తరించడంతో నివాస ప్రాంతాల మధ్యలోకి వచ్చిందని తెలిపారు. శ్మశాన వాటికకు రక్షణగా ప్రహారీ గోడ లేకపోవడంతో దహన కార్యక్రమాల సమయంలో పరిసర ప్రాంతాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు, చిన్నారులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని శ్మశాన వాటిక చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని దాకారపు కృష్ణ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను కోరారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## వినాయక చవితి మండపాలకు ఆన్లైన్ అనుమతి తప్పనిసరి

**సిఐ గోపాలకృష్ణ,**
**యస్ ఐ సంతోష్ కుమార్**



**చింతూరు సెప్టెంబర్ 11** ప్రజాజ్యోతి వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ప్రభుత్వ సింగిల్ విండో విధానం ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతులు పొందాలని చింతూరు సీఐ గోపాలకృష్ణ, యస్ ఐ సంతోష్ కుమార్ సూచించారు. మండపం ఏర్పాటు చేసే ప్రదేశంలో లౌడ్ స్పీకర్లు పెట్టి అర్ధరాత్రి వరకు ప్రజలకు సౌండ్ పొల్యూషన్ చేయరాదని తెలిపారు. నిమజ్జనం వివరాలను దరఖాస్తులో నమోదు చేయాలని తెలిపారు. ప్రజలు, వాహనదారులకు ఇబ్బంది కలిగేలా రహదారులకు అడ్డంగా మండపాలు ఏర్పాటు చేయరాదన్నారు.ప్రతి మండపం వద్ద కమిటీ సభ్యులు లేదా వాలంటీర్లు అందుబాటులో ఉండాలని, సాధ్యమైనంత వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం సమయంలో మద్యం సేవించి శాంతిభద్రతలకు ఆటంకం కలిగించకుండా నిబంధనలు పాటించాలని సీఐ స్పష్టం చేశారు.వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుల తరఫున అవసరమైన సహకారం అందిస్తామని సీఐ గోపాలకృష్ణ, ఎస్ ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## రైతు కూలీ సంఘం, న్యూ డెమోక్రసీ పార్టీ, ముఖ్యమంత్రి కి పెట్టిన దరఖాస్తుకు స్పందన

**ఉద్యానవన శాఖలో ఉన్న రాయితీలను వినియోగించుకోండి.**



**చింతూరు సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** న్యూ డెమోక్రసీ పార్టీ పోలవరం జిల్లా సెక్రెటరీ కుంజా దూలయ్య ముఖ్యమంత్రి కార్యాలయానికి జీడి మామిడి, పసుపు రైతులను ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తి మేరకు కార్యాలయం స్పందించింది. ఐటీడీఏ ద్వారా పసుపు,జీడి మామిడి రైతులకు భూమి అభివృద్ధి చేసుకోవడానికి 20వేల వరకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఉద్యానవన శాఖ స్పందించి ఇప్పటికే వివిధ కార్యక్రమాలు ఘననీయమైన రాయితీలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. కొత్త జీడి మామిడి తోటల ఏర్పాటు కు ఉద్యానవన శాఖ ద్వారా అర్హత కలిగిన రైతులకు తోటల అభివృద్ధికి మొక్కలు ఏర్పాటు చేయడం కోసం 30 వేల వరకు రాయితీ ఉందని తెలియజేశారు. అలాగే 50 శాతం రాయితీలు గరిష్టంగా 24 వేల రూపాయలు వరకు పాత జీడి మామిడి తోటలు అభివృద్ధి చేసుకోవడానికి అందించబడుతుందన్నారు. అలాగే 50% రాయితీతో పవర్ టిల్లర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు ఇతర వ్యవసాయ పరికరాలు అందించబడతాయని తెలిపారు. జీడి మామిడి తోటలో కలుపు నియంత్రణ తుప్పర తొలగించడానికి వ్యవసాయ పనులు సకాలంలో చేపట్టడానికి వివిధ రకాల యంత్ర పరికరాలు రైతులకు ఎంతో ఉపయోగమని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా అందుబాటులో ఉన్న రాయితీలను రైతుల సద్వినియోగం చేసుకుంటూ చర్యలు తీసుకోవడంతో పాటు ఐటీడీఏ ద్వారా ప్రతిపాదించిన వడ్డీ లేని రుణాన్ని పరిశీలించబడతాయని తెలిపారు. ఈ మేరకు రైతులతో ఉద్యానవన శాఖ చర్చలు జరిపారని, చర్చల అనంతరం జీడి మామిడి తోటల పునరుజ్జీవనం కోసం ఆర్ ఓ యఫ్ ఆర్ పట్టాలో వున్న హేక్టర్ భూమికి 54వేలు, 1బి పట్టాలో వున్న భూములకు24వేలు చెల్లించ నున్నట్లు ఒప్పందం జరిగినట్లు, ఈ అవకాశాన్ని సాగుదారులు ఉపయోగించుకోవాలని న్యూ డెమోక్రసీ పోలవరం జిల్లా కార్యదర్శి కుంజా దూలయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## టిడిపి మండల అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ను పరామర్శించిన జొన్నలగడ్డ చౌదరి



**తాళ్లపూడి, సెప్టెంబర్ 11,** ప్రజాజ్యోతి న్యూస్ ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న తాళ్లపూడి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్ ను కొవ్వూరు నియోజకవర్గ టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు మరియు మలకపల్లి సొసైటీ చైర్మన్ జొన్నలగడ్డ సుబ్బరాయుడు చౌదరి పరామర్శించి దుర్గాప్రసాద్ యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకొని మరలా ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కోడి శంకరం, వట్టికూటి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## ఘనంగా బిజెపి మండల అధ్యక్షుడు రామకృష్ణ జన్మదిన వేడుకలు



**తాళ్లపూడి ,సెప్టెంబర్ 11, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల బీజేపీ అధ్యక్షులు ఇండుగుల రామకృష్ణ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా తాళ్లపూడి మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో బీజేపీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయడంలో ఆయన పాత్ర కీలకమని యువతను పార్టీ వైపు ఆకర్షించడంలో, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. ఆ భగవంతుడు ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, మహిళా మోర్చా, యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు

## 15 ఎంపీటీసీ స్థానాల ఓటర్ల జాబితా విడుదల ఎంపీడీవో ఫజల్ రహిమాన్




**బేతంచెర్ల:సెప్టెంబర్15(ప్రజా జ్యోతి)**మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటర్ల జాబితాను ఎంపీడీవో ఫజల్ రహిమాన్ శుక్రవారం విడుదల చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, పంచాయతీరాజ్ చట్ట నిబంధనల మేరకు ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఫజల్ రహిమాన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, పంచాయతీరాజ్ చట్ట నిబంధనల మేరకు మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రచురించినట్లు తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితాను రూపొందించినట్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు ఓటర్ల జాబితాను పరిశీలించి తమ పేరు, చిరునామా, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో కోరారు.

## జూద శిబిరంపై పోలీసుల దాడి

**--ఆరుగురు అరెస్ట్.. రూ.39,500 నగదు,16 పిక్కలు స్వాధీనం**
**--11 ద్విచక్ర వాహనాలు సీజ్..**
**--పరారీలో నిర్వాహకుడు**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** జూదాలు,అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్ ఆధ్వర్యంలో, ప్రత్తిపాడు సీఐ బి సూర్య అప్పారావు పర్యవేక్షణలో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో గురువారం జూద శిబిరంపై దాడి చేశారు.ప్రత్తిపాడు మండలం వెంకటనగరం గ్రామ శివారులో పెద్ద మొత్తంలో నగదు పణంగా పెట్టి 'సరులు--పిక్కలు' జూదం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సాయంత్రం 5 గంటల సమయంలో పోలీసులు దాడి చేశారు.ఈ సందర్భంగా జూదం ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.39,500 నగదు,జూదానికి వినియోగించే 16 గులకరాళ్లను (పిక్కలు) స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల రాకను గమనించి పలువురు అక్కడి నుంచి పరారయ్యారు.వారి 11 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.జూద శిబిరాన్ని నిర్వహిస్తున్న కొంతంగి కొత్తూరు గ్రామానికి చెందిన రామకృష్ణ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం తెలిపారు.జూదాలు,ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.మండల పరిధిలో ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే ప్రత్తిపాడు ఎస్సై 9440796570,సీఐ 9440796530 నంబర్లకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు

## అన్నమయ్య జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించాలి

**రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి**

**రాయచోటి,పీలేరు, సంబేపల్లి, మొలకలచెరువు, బి.కొత్తకోట మండల తహసీల్దార్లకు ఎ పి రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత.**




**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ ప్రజలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఎ పి రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి, సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివలు డిమాండ్ చేశారు. జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించి, తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ మేరకు శుక్రవారం రాయచోటి,పీలేరు, సంబేపల్లి, మొలకలచెరువు, బి.కొత్తకోట మండల తహసీల్దార్లకు వారు ఎ పి రైతు సంఘం, సి పి ఐ నాయకులతో కలసి వినతిపత్రం అందజేశారు. కరువు ప్రభావిత గ్రామాల్లో ప్రజలకు, పశువులకు అవసరమైన సహాయక చర్యలను వెంటనే ప్రారంభించాలని వారు తహసీల్దార్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలో పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంటలు చేతికి రాకపోవడంతో రైతులపై అప్పుల భారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు వ్యవసాయ పనులు తగ్గిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు.ప్రభుత్వం కరువు పరిస్థితులను కేవలం నివేదికలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కరువు ప్రభావిత గ్రామాల్లో పశువులకు ఉచితంగా పశుగ్రాసం, దాణా పంపిణీ చేయాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు వలసలు వెళ్లకుండా ఉపాధిహామీ పనులను పెద్దఎత్తున చేపట్టి ప్రతికుటుంబానికి కనీసం 100 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు రోజుకు రూ.700 వేతనం చెల్లించాలని కోరారు.కరువు నివారణ చర్యల్లో భాగంగా రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు 16 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కరువు ప్రభావిత రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులకు నెలకు రూ.10 వేల చొప్పున కరువు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.చేతివృత్తిదారులు తీసుకున్న రుణాలను రద్దు చేసి, వారి జీవనోపాధిని పునరుద్ధరించేందుకు సబ్సిడీతో కూడిన కొత్త రుణాలను అందించాలని కోరారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోకుండా ప్రత్యేక ఆర్థిక సహాయం, విద్యా రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు.గ్రామీణ యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, ఆహార ఉత్పత్తి పరిశ్రమలు, గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కరువు పరిస్థితుల్లో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే వారందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్, ఎఐటియుసి పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నర్సింహులు, ఎ పి రైతు సంఘం నాయకులు పరదేశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

**- సింగిల్ విండో ఈ పోర్టల్ ద్వారా అన్ని అనుమతులు**
**- ఎస్. ఐ జి రాజేష్**



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని పొందూరు ఎస్. ఐ జి రాజేష్ తెలిపారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు లేకుండా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రత్యేకంగా సింగిల్ విండో ఈ పోర్టల్ అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. మండపాల ఏర్పాటు లౌడ్ స్పీకర్లు ఊరేగింపు నిమజ్జనానికి సంబంధించిన అనుమతులను ఒకేచోట పొందవచ్చునని తెలిపారు. మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలానా చెల్లించవలసిన అవసరం లేదన్నారు. అనుమతి మంజూరైన అనంతరం మండపానికి క్యూ ఆర్ కోడ్ జారీ అవుతుందని తెలిపారు. ప్రతీ మండపం వద్ద అగ్ని ,విద్యుత్ ప్రమాదాల నివారణకు తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు పాటించాలని కోరారు. ప్రజలకు, వాహన రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే అనుమతులు లేకుండా ఉత్సవాలు నిర్వహించకుండా, నిర్ణీత నిబంధనలను పాటిస్తూ వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు సహకరించాలని ఎస్ఐ రాజేష్ కోరారు.

## రోడ్డు కనపడితే ఒట్టు



**వేలేరుపాడు : 11 సెప్టెంబర్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** కన్నాయిగుట్ట నుండి మొదలుకుని కోయిదా వరకు రోడ్డంతా గుంతలమయంగా మారిపోయింది, అక్కడక్కడ రహదారి ఉన్నట్లు అనిపించే లోపే వాహనాలు తప్పక బ్రేకులు వేయాల్సిందే, కట్కూరు నుండి టేకూరు వంతెన వరకు రహదారి బావున్నా అసలు టేకూరు గ్రామం మొత్తం మీద రోడ్డు ఉందా అనే అనుమానం రాక మానదు,అక్కడ నుండి కోయిదా వరకు నరక ప్రాయమే, ద్విచక్ర వాహనాలు నడపడమే చాలా కష్టంగా ఉందని వాహన దారులు గగ్గోలు పెడుతున్నారు, ఏదైనా అనారోగ్యం రిత్యా అంబులెన్సు రావాలన్నా ఈ రహదారిలో చాలా వ్యయప్రయాసలు పడాల్సిందే, టేకుపల్లి, పేరంటాలపల్లి, కాకిసునూరు ప్రజలు ఐతే వేలేరుపాడు వరకు రోడ్డు ప్రయాణం కంటే పడవ ప్రయాణమే సుఖం అని అనుకుంటున్నారు, ఎక్కడ పడితే అక్కడ రోడ్లు కొట్టుకు పోయి, పెద్ద పెద్ద గుంటలు పడ్డ కట్కూరు, కోయిదా రోడ్ల మీద నీళ్లు నిలిచి ఉంటే అక్కడ ఎంత లోతు ఉందో తెలియక వాహన దారులు పడిపోయిన సందర్భాలు కోకొల్లలు, అసలు కన్నాయిగూట్ట నుండి కోయిదా వరకు రహదారులు ఉన్నాయా అనే అనుమానం కలుగుతున్నది.కట్కూరు ఊరి దగ్గరకు వచ్చాక కొండ అంచున ఒక పక్కన గొయ్యి ఆ పక్కనే గోదావరి వొడ్డు పక్కనే ఉండి వాహన దారుడు అప్రమత్తంగా లేకపోతే గోదావరి నదిలో పడిపోవడమే తరువాయి,అక్కడ రెయిలింగ్ నిర్మిస్తే బావుంటుంది అని వాహనదారులు కోరుతున్నారు.

## శ్రావణ కడ శుక్రవారం సందర్భంగా బంగారు పుష్పాలంకరణలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారు.......



**చాగలమర్రి, సెప్టెంబర్ 11( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రిలో శ్రావణ శుక్రవారం కడ వారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి బంగారు పుష్పాలంకరణ చేసి ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ అమ్మవారికి విశేష పూజలు జరిపించారు మహిళలంద రూ అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు. ఉభయదారులుగా మోచర్ల నరసింహ భాస్కర్ ధర్మపత్ని కాశీ లక్ష్మిదేవి కుమార్తె మణిమాలిక కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ, ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు ప్రధాన కార్యదర్శి కూరపాటి రామకృష్ణ వరప్రసాద్ , కమిటీ సభ్యులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## చింతలూరులో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సత్యప్రభకు వినతి

**--ప్రజాదర్బార్‌లో వినతి పత్రం అందించిన తూము కొండబాబు,పోల్నాటి భగవాన్**




**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం చింతలూరు గ్రామంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నిర్వహించిన ప్రజాదర్బార్‌లో గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై టీడీపీ నాయకులు వినతి పత్రం అందించారు.టీడీపీ సీనియర్ నాయకులు తూము కొండబాబు,ప్రత్తిపాడు మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పోల్నాటి భగవాన్ కలిసి ఎమ్మెల్యే సత్యప్రభకు వినతి పత్రం సమర్పించారు.చింతలూరు గ్రామంలోని గ్రామదేవత అమ్మవారి ఆలయానికి వెళ్లే రహదారిని అభివృద్ధి చేయడంతో పాటు గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించాలని,డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని,అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,